www.vaarthavedhikasurya.com

# వార్త వేదిక సూర్య


తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

తెలంగాణ | పేజీలు: 08 | వెల: 5 | సంపుటి:01 | సంచిక: 76 | బుధవారం | 08, జనవరి 2025 | ॥ ఎడిటర్ : పోలోజు శ్రీనివాసచారి ॥

## కిమ్స్‌లో శ్రీతేజకు పుష్ప పరామర్శ

- నిర్మాత దిల్‌రాజ్‌తో కలసి ఆస్పత్రికి రాక



**హైదరాబాద్,జనవరి7(వార్త వేదిక సూర్య):** సినీ నటుడు అల్లు అర్జున్ సికింద్రాబాద్ కిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాలుడు శ్రీతేజ్‌ను పరామర్శించారు. తెలంగాణ ఎఫ్‌డీసీ ఛైర్మన్, నిర్మాత దిల్ రాజుతో కలిసి లోపలికి వెళ్లారు. సుమారు 20 నిమిషాల పాటు ఆస్పత్రిలో ఉన్న అల్లు అర్జున్.. వైద్యులతో మాట్లాడి శ్రీతేజ్ ఆరోగ్య పరిస్థితి, చికిత్స వివరాలను అడిగి తెలుసుకున్నారు. బాలుడి తండ్రి భాస్కర్‌తోనూ మాట్లాడారు. మరోవైపు ఆస్పత్రి వద్ద భారీగా బందోబస్తు ఏర్పాటు చేశారు. కేసు నమోదైన నేపథ్యంలో పరామర్శకు వెళ్లొద్దని లీగల్ టీమ్ చెప్పడంతో శ్రీతేజ్ వద్దకు రాలేదని ఇటీవల అల్లు అర్జున్ నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో తెలిపారు. తాజాగా పోలీసులకు సమాచారం ఇచ్చిన తర్వాత కిమ్స్ ఆస్పత్రికి వెళ్లి శ్రీతేజ్‌ను పరామర్శించారు. గత నెల 4న 'పుష్ప2' బెనిఫిట్ షో సందర్భంగా హైదరాబాద్‌లోని సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాట జరిగింది. ఈ ఘటనలో దిల్‌సుఖ్‌నగర్‌కు

మిగతా 2లో..

## 95కు చేరిన భూకంప మృతులు

- భారత్‌లోనూ సరిహద్దు ప్రాంతాల్లో ప్రకంపనలు



**న్యూఢిల్లీ,జనవరి7(వార్త వేదిక సూర్య):** నేపాల్ సరిహద్దుల్లో టిబెట్ సమీపంలో మంగళవారం ఉదయం భూకంపం సంభవించిన ఘటనలో 95 మంది మరణించారు. అంతకంతకూ మృతుల సంఖ్యల పెరుగుతోంది. అలాగే భారత్‌లోని పలు ప్రాంతాలు.. బిహార్, అసోం, పశ్చిమ బెంగాల్‌లో సైతం భూ ప్రకంపనలు చోటు చేసుకున్నాయి. ఈ మేరకు చైనా మీడియా సంస్థ వెల్లడించింది. టిబెట్ రాజధాని లాసాకు దాదాపు 400 కిలోమీటర్ల

మిగతా 2లో..

## ఢిల్లీ ఎన్నికలకు మోగిన నగారా

- 10న నోటిఫికేషన్ విడుదల
- 17 వరకు నామినేషన్ల స్వీకరణ
- 20 వరకు నామినేషన్ల ఉపసంహకరణ
- మొత్తం 70 అసెంబ్లీ స్థానాలకు ఫిబ్రవరి 5న పోలింగ్




**న్యూఢిల్లీ, జనవరి 7 (వార్త వేదిక సూర్య):** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు నగారా మోగింది. కేంద్ర ఎన్నికల సంఘం ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్‌ను విడుదల చేసింది. ఈ ఏడాది ఫిబ్రవరి

మిగతా 2లో..

## క్షీణించిన ప్రశాంత్ కిశోర్ ఆరోగ్యం

- ఆస్పత్రికి తరలించినట్లు సమాచారం



**పట్నా,జనవరి7(వార్త వేదిక సూర్య):** ప్రశాంత్ కిశోర్ ఆరోగ్యం క్షీణించడంతో ఆయనను ఆస్పత్రికి తరలించారు. బీపీఎస్‌సీ వ్యవహారంలో ప్రముఖ ఎన్నికల వ్యూహకర్త, జన్ సురాజ్ పార్టీ వ్యవస్థాపకుడు ప్రశాంత్ కిశోర్ చేస్తున్న ఆమరణ నిరాహార దీక్షను సోమవారం పోలీసులు భగ్నం చేసి.. అదుపులోకి తీసుకున్న విషయం తెలిసిందే. అనంతరం ఆయన షరతులు లేని బెయిల్‌పై విడుదలయ్యారు. కాగా నాలుగు రోజుల పాటు

మిగతా 2లో..










- ప్రియాంకగాంధీపై బిజెపి నేత అనుచిత వ్యాఖ్యలు
- పరస్పర దాడులకు తెగబడ్డ కాంగ్రెస్, బిజెపి కార్యకర్తలు
- నాంపల్లి బిజెపి కార్యాలయంపై యూత్ కాంగ్రెస్ దాడి
- ప్రతిగా గాంధీభవన్‌పై దాడికి దిగిన బిజెపి శ్రేణులు
- రంగంలోకి దిగి చెదరగొట్టిన పోలీసులు

# నాంపల్లిలో ఉద్రిక్తత


**హైదరాబాద్,జనవరి7(వార్త వేదిక సూర్య):** బిజెపి, కాంగ్రెస్ శ్రేణులు పరస్పర దాడులతో హైదరాబాద్ నాంపల్లి ప్రాంతంలోని ఈ రెండు పార్టీ ఆఫీసుల వద్ద ఉద్రిక్తత నెలకొంది. కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీపై ఢిల్లీ బీజేపీ కాల్కాజీ ఎమ్మెల్యే అభ్యర్థి రమేష్ బిదురి చేసిన వ్యాఖ్యలపై వివాదం కొనసాగుతోంది. రమేష్ బిదురి వ్యాఖ్యలకు నిరసనగా, రాష్ట్రవ్యాప్తంగా బీజేపీ కేంద్ర మంత్రులను అడ్డుకోవాలని యూత్ కాంగ్రెస్ నేతలు పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో, కాంగ్రెస్ కార్యకర్తలు హైదరాబాద్ నాంపల్లి బీజేపీ కార్యాలయాన్ని ముట్టడించేందుకు యత్నించారు. రాళ్లు, కోడిగుడ్లతో దాడులు చేసి, రమేష్ బిదూరి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ దాడిలో ఓ బీజేపీ కార్యకర్త తలకు తీవ్ర గాయాలపాలయ్యాడు. దీనికి ప్రతిగా, కోపోద్రిక్తులైన బీజేపీ కార్యకర్తలు కాంగ్రెస్ కార్యకర్తలపై కర్రలతో దాడి చేయడానికి ప్రయత్నిం చడంతో, ఆ ప్రాంతంలో ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. తరవాత బిజెపి కార్యకర్తలు దాడికి దిగడంతో గాంధీ భవన్

మిగతా 2లో..

## నేడు విశాఖకు ప్రధాని మోడీ

- ఏర్పాట్లను పరిశీలించిన పురంధేశ్వరి
- విశాఖ స్టీల్ ప్లాంట్‌కు ప్యాకేజీ వస్తుందని ఆశాభావం

**విశాఖపట్టణం,జనవరి7(వార్త వేదిక సూర్య):** విశాఖ స్టీల్ ప్లాంట్ పునరుద్దరణ కోసం మంచి ప్యాకేజీ కేంద్రం ప్రకటిస్తుందని బీజేపీ ఎంపి, పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి



పురందేశ్వరి తెలిపారు. ఉక్కు ఉద్యోగుల జీతభత్యాల చెల్లింపులో ఇబ్బందులు ఉన్నాయన్న విషయం కేంద్రమంత్రి దృష్టికి తీసుకుని వెళతామని అన్నారు. డబుల్ ఇంజన్ సర్కార్ వల్ల జరిగే అభివృద్ధి నమూనాకు ఆంధ్రప్రదేశ్ ఉదాహరణ

మిగతా 2లో..



## జరగబోయే పరిణామాలకు ప్రభుత్వానిదే బాధ్యత

- కేంద్రమంత్రి, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి

**హైదరాబాద్,జనవరి7(వార్త వేదిక సూర్య):** తెలంగాణ బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యాలయం పైన యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు గూండాలు, రౌడీల్లాగా వ్యవహరిస్తూ.. రాళ్లతో, కర్రలతో చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాను. ఇది పిరికిపిందల చర్య. ఇలాంటి దుర్మార్గమైన రాజకీయాలకు కేరాఫ్ అడ్రస్ అయిన కాంగ్రెస్ పార్టీ తన తీరును మార్చుకోకపోతే పరిస్థితులు తీవ్రంగా ఉంటాయని హెచ్చరిస్తున్నాను. పోలీసుల సమక్షంలోనే కాంగ్రెస్ కార్యకర్తలు రాష్ట్ర బీజేపీ ఆఫీస్ గేటు

మిగతా 2లో..

## బిజెపి కార్యాలయంపై దాడిని ఖండించిన పిసిసి

- ప్రజాస్వామ్యంలో దాడులు సరికాదన్న మహేశ్‌కుమార్ గౌడ్



**హైదరాబాద్,జనవరి7(వార్త వేదిక సూర్య):** బీజేపీ కార్యాలయంపై యూత్ కాంగ్రెస్ నాయకులు చేసిన దాడిపైన టీపీసీసీ సీరియస్‌గా స్పందించింది. ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన చేపట్టడం అవసరం అయినా, రాజకీయ పార్టీ కార్యాలయంపై దాడికి వెళ్లడం సరైంది కాదని టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. ప్రియాంక గాంధీపై బీజేపీ నేతలు చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించాల్సిన అవసరం ఉన్నప్పటికీ, యూత్ కాంగ్రెస్

మిగతా 2లో..




## మినీ మేడారం జాతర తేదీలు ఖరారు

**మేడారం,జనవరి7(వార్త వేదిక సూర్య):** దక్షిణ కుంభమేళగా ప్రసిద్ధ గాంచిన మేడారం మినీ జాతర తేదీలు ఖరారయ్యాయి. ఫిబ్రవరి 12వ తేదీ నుంచి 15వ తేదీ వరకు మేడారం మినీ జాతర జరుగనుంది. మేడారం మినీ జాతర ఏర్పాట్లపై మంత్రి సీతక్క అధికారులతో మంగళవారం (డిసెంబర్ 7) సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ మీటింగ్‌కు

మిగతా 2లో..

## భూముల అన్యాక్రాంతంపై ఫోరెన్సిక్ ఆడిట్

- దేశంలో అత్యంత రిచెస్ట్ పార్టీ బిఆర్ఎస్
- భూదాన్, దేవాదాయ, అసైన్డ్ భూముల అక్రమాలను వెలికితీస్తున్నాం
- ఫోరెన్సిక్ ఆడిట్‌లో అన్నీ బయటపడతాయి
- సియోల్‌లో చెప్పిన కుంభకోణాలు వెలుగులోకి వస్తున్నాయి
- విద్యుత్ కమిషన్ రిపోర్టు అందింది
- మీడియాతో చిట్‌చాట్‌లో మంత్రి పొంగులేటి



**హైదరాబాద్,జనవరి7(వార్త వేదిక సూర్య):** దేశంలోని ప్రాంతీయ పార్టీల్లో అత్యంత రిచేస్ట్ పార్టీ బీఆర్ఎస్ పార్టీ అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గుర్తుచేశారు. ఆ పార్టీకి అంత

మిగతా 2లో..

మరిన్ని తాజా వార్తల కోసం స్కాన్ చేయండి

## కేటీఆర్‌కు హైకోర్టు షాక్

- ఎసిబి కేసులో క్వాష్ పిటిషన్ కొట్టివేత
- విచారణకు ఎసిబికి అనుమతించిన హైకోర్టు



**హైదరాబాద్,జనవరి7(వార్త వేదిక సూర్య):** భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు, మాజీ మంత్రి కేటీఆర్‌కు హైకోర్టులో చుక్కెదురైంది. ఆయన దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌ను ఉన్నత న్యాయస్థానం కొట్టివేసింది. ఫార్ములా ఈ-రేసు వ్యవహారంలో ఏసీబీ నమోదు చేసిన కేసును కొట్టివేయాలంటూ కేటీఆర్ పిటిషన్ దాఖలు చేశారు. గత నెల 31న ఇరువైపుల వాదనలు ముగించిన హైకోర్టు.. మంగళవారం తీర్పు వెలువరించింది. కేటీఆర్‌ను అరెస్ట్ చేయకుండా గతంలో ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను హైకోర్టు ఉపసంహరించింది. ఏసీబీ అరెస్ట్ చేయకుండా 10 రోజుల

మిగతా 2లో..

## కేటీఆర్‌కు ఈడీ మరోసారి నోటీసులు

- 16న విచారణకు రావాలని ఆదేశం



**హైదరాబాద్, (వార్త వేదిక సూర్య):** ఫార్ములా ఈ కార్ రేసింగ్ కేసులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) మరోసారి నోటీసులు ఇచ్చింది. ఈ నెల 16న విచారణకు రావాలని కేటీఆర్‌కు ఈడీ నోటీసులు జారీ చేసింది. వాస్తవానికి ఈడీ ఎదుట

మిగతా 2లో..

## సుప్రీంను ఆశ్రయించిన కెటిఆర్

- నేడోరేపో విచారణకు వచ్చే అవకాశం



**హైదరాబాద్,(వార్త వేదిక సూర్య):** ఫార్ములా-ఈ కార్ రేస్ కేసులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. మాజీ మంత్రి కేటీఆర్ వేసిన క్వాష్ పిటిషన్‌నుతెలంగాణ హైకోర్టు మంగళవారం కొట్టివేయడంతో ఆయన సుప్రీంకోర్టుకు వెళ్లారు. బీఆర్ఎస్ న్యాయవాదుల బృందం కేసును

మిగతా 2లో..

## మార్చి నెలాఖరుకు మెట్రోల డీపీఆర్లు పూర్తి చేయాలి

- శామీర్ పేట్-మేడ్చల్ మెట్రోల ప్రారంభంలో భారీ జంక్షన్ ఏర్పాటు చేయాలి...
- హెచ్‌జీసీఎల్ కింద రేడియల్ రోడ్ల నిర్మాణం...
- మెట్రో... ఎలివేటెడ్ కారిడార్లు, రేడియల్ రోడ్లపై సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**హైదరాబాద్,జనవరి7(వార్త వేదిక సూర్య):** ఫ్యూచర్ సిటీ, శామీర్‌పేట్, మేడ్చల్ మెట్రో మార్గాలకు సంబంధించిన సమగ్ర వివరణాత్మక ప్రణాళికలు (డీపీఆర్ లు) మార్చి నెలాఖరు నాటికి పూర్తి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మూడు మెట్రోల డీపీఆర్లకు కేంద్ర ప్రభుత్వం నుంచి ఆమోదం పొంది ఏప్రిల్ నెలాఖరుకు టెండర్లు పిలవాలని సీఎం సూచించారు.

హైదరాబాద్ నగరంలో మెట్రో విస్తరణ, రేడియల్ రోడ్ల నిర్మాణాలు, ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణాలపై తన నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం సాయంత్రం సమీక్ష నిర్వహించారు. రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం-ఫ్యూచర్ సిటీ మెట్రో (40 కి.మీ.), జేబీఎస్-శామీర్‌పేట మెట్రో (22 కి.మీ.), ప్యారడైజ్-మేడ్చల్ మెట్రో

మిగతా 2లో..

## 18న సింగపూర్‌కి సీఎం రేవంత్ రెడ్డి

- విశ్వవేదికపై తెలంగాణ క్రీడారంగం
- స్పోర్ట్స్ వర్సిటీతో అభివృద్ధికి యత్నం
- ప్రపంచ దేశాల్లో నైపుణ్యాల పరిశీలన
- సింగపూర్ పర్యటనలో అధ్యయనం చేయనున్న రేవంత్

**హైదరాబాద్,జనవరి7(వార్త వేదిక సూర్య):** తెలంగాణ రాష్ట్రం క్రీడా రంగంలో కీలకమైన అడుగులు వేయబోతోంది. క్రీడా వర్సిటీ కోసం చేస్తున్న యత్నాలు ఫలిస్తే తెలంగాణ క్రీడారంగంలో దూసుకుపోవడం ఖాయం. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్రీడాభివృద్ధికి

మిగతా 2లో..

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

## 95కు చేరిన భూకంప మృతులు

(మొదటి పేజీ తరువాయి)

దూరంలోని షిగాట్సే నగరంలోని టింగ్రి కౌంటీ వద్ద భూకంప కేంద్రాన్ని గుర్తించినట్లు వివరించింది. మంగళవారం ఉదయం ఈ ప్రాంతంలో వరుసగా పలుమార్లు భూకంపం సంభవించిందని తెలిపింది. తొలుత ఉదయం 6.35కు.. ఆ తర్వాత 7.02 గంటలకు 10 కిలోమీటర్ల లోతుగా 4.7 తీవ్రతతో భూకంపం సంభవించిందని పేర్కొంది. ఆ కొద్ది సెకన్లకే అంటే.. 7.07 గంటలకు 30 కిలోమీటర్ల లోతులో మళ్లీ భూమి మరింతగా కంపించిందని.. ఇది 4.9 తీవ్రతతో వచ్చిందని చైనా మీడియా చెప్పింది. హిమాలయ ప్రాంతంలో తరచూ భూకంపాలు సంభవిస్తోంటాయని గుర్తు చేసింది. అయితే 2015లో నేపాల్‌లో 7.8 తీవ్రతతో భూకంపం ఏర్పడిందని గుర్తు చేసింది. ఈ ఘటనలో దాదాపు 9 వేల మంది మరణించారని వివరించింది. అలాగే 22 వేల మంది గాయపడ్డారని చెప్పింది. అయితే ఈ భూకంప తీవ్రతకు లక్షలాది ఇళ్లు నేలమట్టం అయ్యాయని గుర్తు చేసింది.

## క్షీణించిన ప్రశాంత్ కిశోర్ ఆరోగ్యం

(మొదటి పేజీ తరువాయి)

నిరాహార దీక్ష చేయడంతో ప్రశాంత్ కిశోర్ ఆరోగ్యం క్షీణించిందని.. ఆయనను పట్నాలోని ఆస్పత్రికి తరలించామని సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. ఇటీవల బిహార్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించిన ప్రిలిమినరీ పరీక్షల్లో అవకతవకలు జరిగినట్లు ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో ఆ పరీక్షలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ప్రశాంత్ కిశోర్ జనవరి 2న గాంధీ మైదానంలో ఆమరణ నిరాహార దీక్ష చేపట్టారు. గత రెండు వారాలుగా బీపీఎస్సీ అభ్యర్థులు తీవ్ర ఆందోళనలు చేపడుతున్నా, ప్రభుత్వంలో ఎలాంటి కదలిక రావట్లేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. ప్రిలిమినరీ పరీక్షను రద్దు చేసి.. మళ్లీ కొత్తగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. ప్రశాంత్ కిశోర్ చట్టవిరుద్ధంగా నిరసన చేపట్టారని ఆరోపిస్తూ పోలీసులు ఆయనను అరెస్ట్ చేసి.. కోర్టు ముందు హాజరుపరిచారు. మళ్లీ ఇటువంటి చట్టవ్యతిరేక చర్యలకు పాల్పడవద్దని హెచ్చరిస్తూ న్యాయస్థానం షరతులతో కూడిన బెయిల్ ఇవ్వడంతో ప్రశాంత్ దాన్ని తిరస్కరించారు. దీంతో ఆయన్ను బ్యూరో సెంట్రల్ జైలుకు తరలించారు. అనంతరం కోర్టు షరతులు లేని బెయిల్ మంజూరుచేయడంతో సోమవారం రాత్రి జైలు నుంచి విడుదలయ్యారు. పోలీసులు దీక్షను భగ్నం చేసిన అనంతరం తనను ఎక్కడికి తీసుకువెళ్తున్నారనే విషయం తెలియజేయలేదని ప్రశాంత్ కిశోర్ ఆరోపించారు. ఉదయం 5 గంటల నుంచి 11 గంటల వరకు పోలీసు వాహనంలోనే కూర్చోబెట్టి వివిధ ప్రాంతాలకు తీసుకెళ్లారన్నారు. సరైన పత్రాలు లేకుండానే తనను కోర్టు నుంచి పోలీసులు తీసుకెళ్లారని పేర్కొన్నారు. తనను జైలుకు కూడా తీసుకెళ్లలేదని పేర్కొనడం గమనార్హం.

## కిమ్స్‌లో శ్రీతేజకు పుష్ప పరామర్శ

(మొదటి పేజీ తరువాయి)

చెందిన రేవతి చనిపోగా.. ఆమె కుమారుడు శ్రీతేజ్ తీవ్రంగా గాయపడ్డాడు. అనంతరం ఆ బాలుడిని కిమ్స్‌కు తరలించి చికిత్స అందిస్తున్నారు. ఇప్పటికే రేవతి కుటుంబానికి అల్లు అర్జున్‌తో పాటు చిత్ర నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్, దర్శకుడు సుకుమార్ ఆర్థికసాయం ప్రకటించారు. అల్లు అర్జున్ రూ.కోటి, పుష్ప2 నిర్మాతలు, దర్శకుడు సుకుమార్ చెరో రూ.50లక్షల చెక్కులను ఇటీవల దిల్ రాజు ద్వారా ఆ కుటుంబానికి అందజేశారు.

## నేడు విశాఖకు ప్రధాని మోడీ

(మొదటి పేజీ తరువాయి)

అని పురందేశ్వరి తెలిపారు. విశాఖలో ప్రధాని సభా వేదిక ఏర్పాట్లను బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. కీలక వ్యాఖ్యలు చేశారు. స్టీల్ లాంట్‌కు త్వరలో కేంద్ర ఉక్కు మంత్రి కుమార స్వామి రివైవల్ ప్యాకేజీ ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నట్టు తెలుస్తోంది.. రూ.17 వేల కోట్లు రివైవల్ ప్యాకేజీ వచ్చే అవకాశం ఉందని అన్నారు. అమరావతికి రూ.15 వేల కోట్లు, పోలవరంకు రూ.12500, టాక్స్ డివల్యూషన్ కింద 7200, పంచాయతీ రాజ్ శాఖకు 4800 ఓఔఖీఇఴ÷ూ పెద్ద ఎత్తున నిధులు ఇచ్చి కేంద్రం సహకరించిందని పురందేశ్వరి తెలిపారు. రూ.6000 కోట్లతో జల్ జీవన్ మిషన్ పథకాన్ని అమలు చేస్తోందన్నారు. మరోవైపు.. మోడీ సభలకు జన సమీకరణ అవసరం లేదని చెప్పారు.

మరోవైపు.. తెలంగాణలో కాంగ్రెస్, బీజేపీ దాడిపై పురందేశ్వరి స్పందించారు. కాంగ్రెస్ అప్రజాస్వామికంగా వ్యవరించిందని దుయ్యబట్టారు. బీజేపీ నేతలపై దాడి చేయడం ఖండిస్తున్నామన్నారు. చట్టపరంగా వ్యవహరించాలని డిమాండ్ చేస్తున్నామని పురందేశ్వరి తెలిపారు.ప్రధాని నరేంద్ర మోదీ బుధవారం విశాఖకు వస్తున్నారు. పర్యటనలో భాగంగా.. ఎన్టీపీసీ ప్రాజెక్ట్, వైజాగ్ రైల్వే జోన్, జోనల్ హెడ్ క్వార్టర్ శంకుస్థాపన వంటి కార్యక్రమాలకు ప్రధాని శంకుస్థాపన చేస్తారు. అంతేకాకుండా.. కొన్ని పూర్తి అయిన ప్రాజెక్టులను కూడా ప్రధాని ప్రారంభించనున్నారు. ప్రధాని పర్యటనకు ఏపీ ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తోంది. మంత్రులు ప్రత్యేకంగా ప్రధాని టూర్ పై దృష్టి పెట్టారు. మంత్రి నారా లోకేష్ స్వయంగా వైజాగ్ వెళ్లి మరీ సమీక్ష నిర్వహించారు. మరోవైపు.. ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ వైజాగ్‌లో రోడ్ షో నిర్వహించనున్నారు.

## మినీ మేడారం జాతర తేదీలు ఖరారు

(మొదటి పేజీ తరువాయి)

ములుగు జిల్లా కలెక్టర్ దివాకర్, ఇతర అధికారులు, మేడారం పూజారులు హాజరయ్యారు. మేడారం మినీ జాతర తేదీ, ఏర్పాట్లపై చర్చించారు. అనంతరం ఫిబ్రవరి 12వ తేదీ నుంచి 15వ తేదీ వరకు మేడారం మినీ జాతర నిర్వహించాలని నిర్ణయించారు. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా మంత్రి సీతక్క అధికారులను ఆదేశించారు. ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రస్తుత ములుగు జిల్లాలోని తాడ్వాయి మండలం మేడారం గ్రామంలో జరిగే ఒక గిరిజన జాతర మేడారం సమ్మక్క సారాలమ్మ జాతరగా ప్రపంచ ప్రసిద్ధిగాంచింది. సమ్మక్క -సారక్కలను భక్తుల కష్టాలను కడతేర్చే వనదేవతలుగా, ఆపదలో ఉన్న వారిని ఆదుకునే ఆపద్బాంధవులుగా గుర్తించి వన దేవతలుగా పూజిస్తున్నారు.

## జరగబోయే పరిణామాలకు ప్రభుత్వానిదే బాధ్యత

(మొదటి పేజీ తరువాయి)

వద్ద దాడికి పాల్పడటం దుర్మార్గం. బీజేపీ కార్యాలయం ముందు వరకు చేరుకుని రాళ్లు, కర్రలతో కాంగ్రెస్ గూండాలు పోలీసుల సమక్షంలో, పోలీసులతో కలిసి వచ్చి ఆఫీస్ పైన, బీజేపీ కార్యకర్తలపైన దాడులు చేస్తుంటే పోలీసులు ప్రేక్షకపాత్ర పోషించారు. గతంలో సొంతపార్టీకి చెందిన ముఖ్యమంత్రులను గద్దెదించేందుకు మతకల్లోలాలు సృష్టించిన దుర్మార్గమైన చరిత్ర కాంగ్రెస్ పార్టీ సొంతం. ఇలాంటి దాడులను ఆపకపోతే.. ఆ తర్వాత తలెత్తే పరిస్థితులకు సిద్ధంగా ఉండాలని కాంగ్రెస్ పార్టీని హెచ్చరిస్తున్నాను. పోలీసుల సమక్షంలో బీజేపీ కార్యాలయంపై దాడిచేసి.. మా కార్యకర్తలను గాయపరిచే విషయం ముఖ్యమంత్రికి తెలియకుండా జరగదు.
ఖబడ్దార్, అసహనం కోల్పోయి మీరు చేస్తున్న చర్యలకు వ్యతిరేకంగా బీజేపీ కార్యకర్తలు తిరగబడితే.. దేశంలో కాంగ్రెస్ కు ఉన్న కొద్దిపాటి నాయకులు తిరుగలేని పరిస్థితులు ఏర్పడుతాయి. రాష్ట్రంలో ఈ రకమైన దాడులతో భవిష్యత్తులో జరగబోయే పరిణామాలకు రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరిస్తున్నాను.

మా సహనాన్ని అసమర్థతగా భావించొద్దు. మేం హింసా రాజకీయాలను ప్రోత్సహించం. అలాగని మాపై దాడులు చేస్తే సహించం. ఎవరి వ్యాఖ్యలైనా మీకు నచ్చకపోతే.. నిరసన తెలియజేయండి అంతే కానీ.. కార్యాలయంపై భౌతికంగా దాడి చేయడం, రాళ్లు, కర్రలతో దాడికి దిగడం సరికాదు. తన వ్యాఖ్యలకు ఢిల్లీకి చెందిన మాజీ ఎంపీ రమేశ్ భిదూరీ క్షమాపణలు చెప్పిన తర్వాత కూడా.. అసహనంతో దాడులు చేయడం సరైనదేనా?

గతంలోనూ ప్రధానమంత్రి గారికి పెరుగుతున్న ఆదరణ చూసి తట్టుకోలేక గాంధీ-నెహ్రూ కుటుంబసభ్యులు.. తీవ్ర అసహనంతో.. తక్కువ కులంవాడు, చాయ్ అమ్ముకునే వ్యక్తి ఎలా ప్రధాని అవుతారు, మౌత్ కా సౌదాగర్, హిట్లర్ వంటి ఎన్నో అవాకులు, చెవాకులు పేలారు.

దీన్ని ఖండిస్తూ బీజేపీ ఎక్కడైనా దాడులు చేసిందా? మేం దీనికి ప్రతిగా సమాధానం చెబితే.. ఏ ఒక్క కాంగ్రెస్ నాయకుడు దేశంలో రోడ్లపై తిరగలేడు. కానీ ఇది మా సంస్కృతి కాదు. మీ సంస్కృతిని మార్చుకోండి. ఖబడ్దార్.

## 18న సింగపూర్‌కి సీఎం రేవంత్ రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

ప్రత్యేక దృష్టి సారిస్తూ, దేశంలోని అత్యంత ఆధునిక స్థాయిలో లక్ష మంది కూర్చునే సామర్థ్యం కలిగిన భారీ స్టేడియాన్ని నిర్మించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఈ ప్రాజెక్ట్ ఫ్యూచర్‌సిటీలో లేదా మరో ప్రాంతంలో 100 ఎకరాల్లో ఏర్పాటు చేయాలని ప్రాథమికంగా నిర్ణయించారు. ఈ స్టేడియంలో అత్యాధునిక సాంకేతికతతో క్రికెట్, ఫుట్‌బాల్ వంటి వివిధ క్రీడలకు అనువైన మైదానాలను రూపొందిస్తారు. రాష్ట్రంలోని క్రీడాకారులకు ప్రపంచ స్థాయి శిక్షణ, మౌలిక సదుపాయాలు అందించడంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టింది. ఈ ప్రాజెక్ట్ ద్వారా తెలంగాణను క్రీడల కేంద్రంగా మార్చాలన్నది సీఎం రేవంత్ రెడ్డి దృష్టిగా ఉంది. దీనికి సంబంధించిన ప్లానింగ్ వంటి అంశాలపై అధ్యయనం చేస్తారు. 18న సింగపూర్‌లో పర్యటించనున్న సీఎం, అక్కడి మల్టీ-యూజ్ స్పోర్ట్స్ ఫెసిలిటీస్, ట్రాఫిక్ నిర్వహణ పద్ధతులు, క్రీడా మైదానాల నిర్వహణపై అవగాహన పెంపొందించుకుంటారు. సింగపూర్‌లో చిన్న దేశంగా ఉన్నప్పటికీ, ఒలింపిక్స్ మెడల్స్ సాధించడంలో తీసుకుంటున్న ప్రత్యేక చర్యలను పరిశీలిస్తారు. ప్రస్తుతం గుజరాత్‌లోని మోతేరా స్టేడియం దేశంలోనే అతిపెద్దది, 1.32 లక్షల మంది సామర్థ్యంతో ఉంది. తెలంగాణలో నిర్మించబోయే ఈ కొత్త స్టేడియం గుజరాత్ స్థాయికి తగ్గదిగా ఉండేలా చర్యలు తీసుకుంటున్నారు.

ఈ మైదానం అంతర్జాతీయ స్థాయిలో క్రికెట్ టోర్నమెంట్లు, ఐపీఎల్ మ్యాచ్‌లకు కేంద్రంగా మారుతుందని అంచనా. క్రీడాభివృద్ధిపై మరింత అవగాహన పొందేందుకు సీఎం రేవంత్ రెడ్డి ఈ నెల 15, 16 తేదీల్లో ఆస్ట్రేలియా పర్యటనకు సిద్ధమవుతున్నారు. అక్కడి క్రీడా మైదానాలు, శిక్షణా విధానాలు, ప్లానింగ్ వంటి అంశాలపై అధ్యయనం చేస్తారు. 18న సింగపూర్ లో పర్యటించనున్న సీఎం, అక్కడి మల్టీ-యూజ్ స్పోర్ట్స్ ఫెసిలిటీస్, ట్రాఫిక్ నిర్వహణ పద్ధతులు, క్రీడా మైదానాల నిర్వహణపై అవగాహన పెంపొందించుకుంటారు. సింగపూర్‌లో చిన్న దేశంగా ఉన్నప్పటికీ, ఒలింపిక్స్ మెడల్స్ సాధించడంలో తీసుకుంటున్న ప్రత్యేక చర్యలను పరిశీలిస్తారు.

తెలంగాణలో ఇప్పటికే 760 ఎకరాల్లో స్పోర్ట్స్ హబ్‌ను ఏర్పాటు చేశారు. దీనికి తోడు ఇప్పుడు ఈ భారీ ప్రాజెక్ట్ రాష్ట్ర క్రీడా రంగానికి దిశానిర్దేశం చేయనుంది. క్రీడలకు సంబంధించిన ప్రణాళికలు, క్రీడాకారులకు అవసరమైన సదుపాయాలను ప్రభుత్వం ప్రోత్సహిస్తూ, సమగ్ర విధానం అమలులోకి తెచ్చే యోచనలో ఉంది. 20-24 తేదీల్లో స్విట్జర్లాండ్‌లోని దావోస్‌లో జరిగే ప్రపంచ ఆర్థిక సదస్సులో సీఎం పాల్గొంటారు.

ఈ సందర్భంగా రాష్ట్ర అభివృద్ధికి అవసరమైన పెట్టుబడులపై కూడా చర్చించనున్నారు. తెలంగాణ క్రీడా రంగానికి ప్రతిష్ఠాత్మక ప్రాజెక్ట్ అయిన ఈ స్టేడియం, రాష్ట్రాన్ని క్రీడా భవిష్యత్తు కేంద్రంగా మార్చేందుకు సహాయపడుతుదనే అభిప్రాయం వ్యక్తం అవుతుంది.

## మార్చి నెలాఖరుకు మెట్రోల డీపీఆర్లు పూర్తి చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

(23 కి.మీ.) మార్గాలకు సంబంధించి భూ సేకరణను వెంటనే పూర్తి చేయాలని సీఎం సూచించారు. ఎలివేటెడ్ కారిడార్ల విషయంలో భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకోవాలన్నారు. ఎలైన్‌మెంట్ రూపొందించేటప్పుడే క్షేత్ర స్థాయిలో సమగ్ర పరిశీలన చేయాలన్నారు. మేడ్చల్ మార్గంలో ఎన్‌హెచ్ మార్గంలో ఇప్పటికే ఉన్న మూడు ఫ్లైఓవర్లను దృష్టిలో ఉంచుకొని మెట్రో లైన్ తీసుకెళ్లాలని సీఎం సూచించారు. ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణాన్ని సాధ్యమైనంత త్వరగా ప్రారంభించాలని సీఎం అధికారులను ఆదేశించారు.

శామీర్‌పేట్, మేడ్చల్ మెట్రోలు ఒకే చోట ప్రారంభమయ్యేలా చూసుకోవాలని... అక్కడ అధునాతన వసతులు, భవిష్యత్ అవసరాలకు తగినట్లు భారీ జంక్షన్ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. ఆయా ప్రాంతాల వారు ప్రతి పనికి నగరంలోకి రానవసరం లేకుండా అక్కడే అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉండేలా ఆ జంక్షన్‌ను అభివృద్ధి చేయాలన్నారు.

జంక్షన్‌కు సంబంధించిన పూర్తి ప్రణాళికను తయారు చేయాలని సీఎం ఆదేశించారు... హైదరాబాద్ గ్రోత్ కారిడార్ లిమిటెడ్ (హెచ్‌జీసీఎల్) కింద రేడియల్ రోడ్ల నిర్మాణం చేపట్టాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. సమీక్షలో ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు (మౌలిక వసతులు) శ్రీనివాస రాజు, ముఖ్యమంత్రి ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, పురపాలక.. పట్టణాభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి దానకిశోర్, హైదరాబాద్ మెట్రో రైలు ఎండీ ఎన్.వి.ఎస్.రెడ్డి, హెచ్‌ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, ఫ్లాగ్‌షిప్ కార్యక్రమాల కమిషనర్ శశాంక తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్‌కు హైకోర్టు షాక్

(మొదటి పేజీ తరువాయి)

పాటు మధ్యంతర ఉత్తర్వులు పొడిగించాలన్న కేటీఆర్ విజ్ఞప్తిని తిరస్కరించింది. ఉన్నత న్యాయస్థానం తీర్పుపై కేటీఆర్ తన న్యాయవాదులతో చర్చిస్తున్నారు. దీనిపై ఆయన సుప్రీంకోర్టును ఆశ్రయించే యోచనలో ఉన్నట్లు సమాచారం. మరోవైపు తెలంగాణ ప్రభుత్వం సర్వోన్నత న్యాయస్థానంలో కేవియట్ పిటిషన్ దాఖలు చేసింది. ఫార్ములా ఈ-రేసు కేసులో కేటీఆర్ సుప్రీంకోర్టును ఆశ్రయిస్తే తమ వాదనను కూడా వినాలని ముందస్తుగానే పిటిషన్ వేసింది. ఏసీబీ తరఫున అడ్వొకేట్ జనరల్ (ఏజీ) ఎ.సుదర్శన్‌రెడ్డి వాదనలు వినిపించారు. ఫార్ములా - ఈ రేసు వ్యవహారంలో ఒప్పందం జరగకముందే చెల్లింపులు చేశారని ఆయన కోర్టుకు తెలిపారు. బ్రిటన్ పౌండ్ల రూపంలో రూ.46 కోట్లు చెల్లించినట్లు చెప్పారు. ఈ - కార్ల రేసింగ్ సీజన్ 10 ఒప్పందానికి ముందే నిబంధనలకు విరుద్ధంగా చెల్లింపులు చేశారన్నారు. దర్యాప్తు ఏ దశలో ఉందని ఈ సందర్భంగా ఏజీని హైకోర్టు ప్రశ్నించింది. కేసు విచారణ ప్రాథమిక దశలోనే ఉందని.. అన్ని ఆధారాలు బయటపడతాయని ఏజీ తెలిపారు. ఇప్పటికే ఫిర్యాదుదారు దానకిశోర్ వాంగ్మూలం సేకరించినట్లు కోర్టుకు తెలిపారు. నిందితులు అర్వింద్ కుమార్, బీఎల్ఎన్ రెడ్డి ఏమైనా పిటిషన్లు దాఖలు చేశారా అని న్యాయస్థానం ప్రశ్నించారు. ఇప్పటివరకు నిందితులు ఎలాంటి పిటిషన్లు దాఖలు చేయలేదని, ఈ కేసులో ఎవరినీ అరెస్టు చేయలేదని ఏజీ తెలిపారు. గవర్నర్ అనుమతి తర్వాతే ఎఫ్ఐఆర్ నమోదు చేశామని ధర్మాసనానికి ఏజీ తెలిపారు. దానకిశోర్ తరఫున సీనియర్ న్యాయవాది సీపీ మోహన్‌రెడ్డి వాదనలు వినిపించారు. పురపాలక శాఖ మంత్రి పర్యవేక్షణలోనే ఆ శాఖ అధికారులు విధులు నిర్వహిస్తారన్నారు. రేసింగ్‌కు సంబంధించిన చెల్లింపుల దస్త్రాన్ని అప్పటి పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ ఆమోదించారని కోర్టుకు తెలిపారు. రేసింగ్ వ్యవహారంలో అన్ని రకాల నిబంధనలను ఉల్లంఘించారని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. కేటీఆర్ తరఫున సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది సిద్ధార్థ్ దవే వాదనలు వినిపించారు. ఏసీబీ అధికారులు నమోదు చేసిన సెక్షన్లు కేటీఆర్‌కు వర్తించవని కోర్టుకు తెలిపారు. నగదు బదిలీలో కేటీఆర్ ఎక్కడా లబ్ధిపొందలేదని, అవినీతి జరిగినట్లు కూడా ఎఫ్ఐఆర్‌లో ఎక్కడా పేర్కొనలేదని తెలిపారు. ఫార్ములా-ఈ కార్ల రేసు నిర్వహణపై జరిగిన ఒప్పందంలో పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి, ఫార్ములా -ఈ ఆపరేషన్స్ సంస్థ సంతకాలు చేశాయని ఆయన వాదించారు. పురపాలక శాఖకు మంత్రిగా బాధ్యతలు నిర్వహించిన కేటీఆర్‌ను ఎఫ్ఐఆర్‌లో నిందితుడిగా చేర్చడం తగదన్నారు. ఈ మేరకు పలు హైకోర్టు తీర్పులను సిద్ధార్థ్ దవే ప్రస్తావిస్తూ ఎఫ్ఐఆర్‌ను కొట్టివేయాలని కోరారు. ఈ కేసులో ఏసిబి వాదనలు పరిగణలోకి తీసుకున్న హైకోర్టు కొద్దిసేపటిక్రితమే కెటిఆర్ క్వాష్ పిటిషన్ ను కొట్టివేస్తూ తీర్పు వెల్లడించింది.

కాగా, సోమవారం ఏసిబి విచారణకు హాజరుకావాల్సి ఉండగా.. కెటిఆర్ డుమ్మా కొట్టిన సంగతి తెలిసిందే. తన లాయర్‌ను ఏసిబి కార్యాలయంలోకి అనుమతించకపోవడంతో ఆయన విచారణకు హాజరవ్వకుండానే తిరిగి వెళ్లిపోయారు. దీంతో విచారణకు హాజరవ్వాలని మరోసారి ఎసిబి అధికారులు కెటిఆర్ కు నోటీసులు ఇచ్చింది.మరోవైపు, ఇదే కేసులో ఇవాళ ఈడీ విచారణ పిలవగా.. తనకు సమయం కావాలని కెటిఆర్ కోరారు. దీంతో ఆయనకు కొంత సమయం ఇస్తున్నట్లు తెలిపింది.

### కేటీఆర్‌కు ఈడీ మరోసారి నోటీసులు

(మొదటి పేజీ తరువాయి)

కేటీఆర్ మంగళవారంహాజరు కావాల్సి ఉంది. అయితే, ఏసీబీ తనపై నమోదు చేసిన ఎఫ్ఐఆర్ రద్దు చేయాలని ఇప్పటికే హైకోర్టులో వేసిన కేసులో తీర్పు రిజర్వ్‌లో ఉందని తెలిపారు. హైకోర్టుపైనున్న గౌరవంతో.. తీర్పును వెలువరించేంత వరకు ఈ అంశంలో తనకు సమయం ఇవ్వాలని కోరారు. ఈ మేరకు ఈడీకి కేటీఆర్ సమాధానం పంపారు. అయితే ఫార్ములా-ఈ కార్ రేస్ వ్యవహారంలో తనపై ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసును కొట్టివేయాలంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌ను హైకోర్టు తోసిపుచ్చింది. ఈ వ్యహారంలో ఇప్పటికే ఇరు పక్షాల వాదనలు విన్న రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం క్వాష్ పిటిషన్‌ను కొట్టివేస్తూ తీర్పునిచ్చింది. అరెస్టు చేయకుండా గతంలో ఇచ్చిన మధ్యతంర ఉత్తర్వులను ఉపసంహరించుకున్నది కోర్టు. ఈ క్రమంలో ఈడీ తాజాగా మళ్లీ నోటీసులు జారీ చేసి 16న విచారణకు రావాలని కేటీఆర్‌ను ఆదేశించింది. హైకోర్టు తీర్పుపై కేటీఆర్ సుప్రీంకోర్టుకు వెళ్లే యోచనలో ఉన్నారు. దీనిపై నందినగర్‌లోని తన నివాసంలో తన లీగల్ టీమ్‌లో చర్చిస్తున్నారు. సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు, ఎమ్మెల్సీ కవిత, మాజీ మంత్రులతో సమాలోచనలు చేస్తున్నారు. కాగా, క్వాష్ పిటన్‌ను హైకోర్టు కొట్టివేయడంతో బీఆర్ఎస్ శ్రేణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నందీనగర్‌లోని కేటీఆర్ నివాసానికి పెద్ద సంఖ్యలో చేరుకుంటున్నారు.

### సుప్రీంను ఆశ్రయించిన కెటిఆర్

(మొదటి పేజీ తరువాయి)

సుప్రీంకోర్టులో ల్ చేసింది. బుధవారం లేదా గురువారం కేసు విచారణకు వచ్చే అవకాశం ఉందని కేటీఆర్ తరఫు న్యాయవాదులు చెబుతున్నారు. ఫార్ములా-ఈ కార్ రేస్ కేసులో ఏసీబీ తనపై నమోదు చేసిన కేసును కొట్టివేయాలంటూ హైకోర్టులో కేటీఆర్ క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు. అయితే దీనిపై విచారణ చేసిన కోర్టు తీర్పును రిజర్వ్ చేసింది, ఇవాళ తాజాగా ఆయన వేసిన క్వాష్ పిటిషన్‌ను రద్దు చేస్తూ తీర్పు చెప్పింది. అంతేకాకుండా అంతకుముందు కేటీఆర్‌ను అరెస్టు చేయవద్దంటూ రెండుసార్లు ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను సైతం న్యాయస్థానం ఎత్తివేసింది. దీంతో కేటీఆర్‌ను అరెస్టు చేసే అవకాశాలు ఉన్నట్లు వార్తలు గుప్పుమన్నాయి. ఈ నేపథ్యంలో సుప్రీంకోర్టును కేటీఆర్ ఆశ్రయించారు. మరోవైపు సుప్రీంకోర్టును కేటీఆర్ ఆశ్రయిస్తారని ముందుగానే పసిగట్టిన తెలంగాణ ప్రభుత్వం ఆయన కంటే ముందే ఉన్నత న్యాయస్థానంలో పిటిషన్ వేసింది. తమ వాదనలు వినకుండా కేటీఆర్ పిటీషన్‌పై ఎటువంటి నిర్ణయం తీసుకోవద్దంటూ సర్కార్ కేవియట్ దాఖలు చేసింది. దీంతో సుప్రీంకోర్టును కేటీఆర్ ఆశ్రయించి నప్పటికీ వెంటనే మధ్యంతర ఉత్తర్వులు జారీ అయ్యే అవకాశాలు తక్కువగా ఉండనున్నాయి. తెలంగాణ ప్రభుత్వ వాదనలు విన్న తర్వాతే సుప్రీంకోర్టు నిర్ణయం తీసుకునే అవకాశం ఉంటుంది.

## ఢిల్లీ ఎన్నికలకు మోగిన నగారా

(మొదటి పేజీ తరువాయి)

23తో ప్రస్తుత అసెంబ్లీ గడవు ముగుస్తుండటంతో ఆలోపే నూతన ప్రజాప్రతినిధులను ఎన్నుకోవాల్సి ఉంది. ఈ నేపథ్యంలో మంగళవారం ఢిల్లీలోని మొత్తం 70 అసెంబ్లీ స్థానాలకు ఎన్నికలు నిర్వహించడం కోసం కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకటించింది. ఢిల్లీ అంతటా ఒకే విడతలో ఫిబ్రవరి 5న పోలింగ్ నిర్వహించనున్నట్లు ఎన్నికల సంఘం తెలిపింది. ఫిబ్రవరి 8న ఓట్లను లెక్కించి ఫలితాలను వెల్లడించనున్నట్లు పేర్కొంది. జనవరి 10న ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కానుంది. జనవరి 17 వరకు నామినేషన్‌లు స్వీకరించనున్నారు. జనవరి 20 వరకు నామినేషన్‌ల ఉపసంహరణకు గడువు ఇచ్చారు. షెడ్యూల్ విడుదల సందర్భంగా చీఫ్ ఎలక్షన్ కమిషనర్ రాజీవ్ కుమార్ మాటాడుతూ.. ఈవీఎంలపై పలువురు అభ్యంతరాలు వ్యక్తం చేస్తుండటంపై క్లారిటీ ఇచ్చారు. ఓటర్ లిస్ట్ ట్యాంపరింగ్ జరిగిందన్న ఆరోపణలను ఈసీ తోసిపుచ్చింది. ఎన్నికలను పారదర్శకంగా నిర్వహిస్తున్నామని తెలిపింది. ఈవీఎంలను ఎవరూ ట్యాంపరింగ్ చేయలేరని స్పష్టం చేసింది. గత ఏడాది ఎన్నికలను విజయవంతంగా నిర్వహించామని గుర్తుచేసింది. దేశంలో ఓటర్ల సంఖ్య 99 కోట్లు దాటిందని, మహిళా ఓటర్ల సంఖ్య 48 కోట్లు దాటిందని సీఈసీ రాజీవ్ కుమార్ చెప్పారు. ఈ ఏడాది తొలి ఎన్నికలు ఢిల్లీలో జరగబోతున్నాయని అన్నారు. ఢిల్లీలో అన్ని ప్రాంతాల ఓటర్లు ఉంటారని పేర్కొన్నారు. ఈవీఎంల ట్యాంపరింగ్ ఆరోపణలు సీఈసీ రాజీవ్‌కుమార్ ఖండించారు.

ఈవీఎంలతోనే ఫలితాలు పారదర్శకంగా ఉంటాయని, ఈవీఎంల రిగ్గింగ్ జరిగినట్లు ఇంతవరకు ఎక్కడా నిరూపణ కాలేదని ఆయన తెలిపారు. ఈవీఎంల రిగ్గింగ్ సాధ్యం కాదని చెప్పారు. చీఫ్ ఎలక్షన్ కమిషనర్‌గా ఇదే తనకు చివరి ప్రెస్ మీట్ అని సీఈసీ చెప్పారు. ఓటింగ్ శాతంపై కొందరు అనుమానాలు వ్యక్తం చేస్తుండటంపై కూడా సీఈసీ స్పందించారు. పోలింగ్ రోజు సాయంత్రం 6 గంటలకు కచ్చితమైన పోలింగ్ శాతం వెల్లడించడం సాధ్యం కాదని అన్నారు.

## భూముల అన్యాక్రాంతంపై ఫోరెన్సిక్ ఆడిట్

(మొదటి పేజీ తరువాయి)

నగదు ఎలా వచ్చిం దంటూ ఈ సందర్భంగా ఆయన సందేహం వ్యక్తం చేశారు.బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మారలేదని.. కానీ ఆయన రైటర్ మారినట్లుగా ఉందని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వ్యంగ్యంగా అన్నారు. కారు రేసు కేసులో హైకోర్టు తీర్పు అనంతరం కేటీఆర్ ట్వీట్ చేసిన నేపథ్యంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పందించారు. ఆ క్రమంలో కేటీఆర్‌పై ఆయన వ్యంగ్య బాణాలు సంధించారు. మంగళవారం హైదరాబాద్‌లో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఇష్టాగోష్టిగా మాట్లాడుతూ.. సియోల్ బాంబులు పేలడం మొదలవుతున్నాయన్నారు. చేసిన తప్పు ఎప్పటికైనా బయటపడుతుందని ఆయన పేర్కొన్నారు. తప్పు చేసిన వారు.. ఎప్పటికీ తప్పించుకో లేరని స్పష్టం చేశారు. అయితే న్యాయస్థానాలు, వ్యవస్థల ముందు బల ప్రదర్శన చేయడం కరెక్ట్ కాదని ఆయన అభిప్రాయపడ్డారు. తప్పులు ఒప్పులు తేల్చేదికోర్టులని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. తమకు బీఆర్ఎస్ పార్టీ నాయకులు టార్గెట్ కాదని స్పష్టం చేశారు. తాము ఎవరినీ టార్గెట్ చేయలేదన్నారు. కేటీఆర్ తప్పు చేయక పోతే కోర్టుకు ఎందుకు వెళ్లారని ఆయన ప్రశ్నించారు. కొత్త సంవత్సరంలో కేటీఆర్‌లో స్పిరిట్ పెరిగిందని చమత్కరించారు.

కాంగ్రెస్ పార్టీకి బాండ్స్ ఎందుకు ఇచ్చారో.. అప్పుడు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ చెప్పాలని డిమాండ్ చేశారు. బాండ్స్ మాత్రమే కాదు ఇంకా బయటకు రావాల్సినవి చాలా ఉన్నాయన్నారు. ఇక విదేశీ కంపెనీకి వెళ్లిన నగదు ఎవరి ఖాతాలోకి వెళ్ళాయో తేలాల్సి ఉందన్నారు. కేసీఆర్ ఏ కేసులో ఉన్నా.. మాజీ మంత్రి హరీష్ రావు అక్కడ ఉంటారంటూ వ్యంగ్యంగా పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ ప్రభుత్వానికి కేసీఆర్ కుటుంబాన్ని కావాలని టార్గెట్ చేసే ఆలోచన లేదన్నారు. అయితే ఏది బయట పడినా.. అందులో ఆ కుటుంబం పాత్ర మాత్రం ఉంటుందన్నారు. ఇక ఇప్పటి వరకు వేసిన కేసులు, విచారణ కమిషన్లు అన్ని బిఆర్ఎస్ పార్టీ వాళ్లు అడిగితేనే వేశామని ఆయన గుర్తు చేశారు. కాళేశ్వరం, విద్యుత్, ఈ ఫార్ములా అంశాలపై సైతం విచారణ జరపాలని వారు కోరారని ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి గుర్తు చేశారు. కక్షపూరితంగా, ఉద్దేశపూర్వకంగా చేసిందేమీ లేదన్నారు. వ్యవస్థలో వాళ్లు తప్పులు చేశారని.. కాబట్టే అన్ని బయటపడుతోన్నాయని చెప్పారు. జైలుకు వెళ్తేనే సీఎం అవుతానని కేటీఆర్ అనుకుంటే.. కల్వకుంట్ల కవిత ముందు ఉన్నారని గుర్తు చేశారు. ఇవేది లాభ నష్టాల కోసం జరుగుతున్నవి కావన్నారు. ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్ నిజాలు చేప్తే.. అన్ని విషయాలు బయటకు వస్తాయన్నారు. జాతీయ పార్టీలకు లేని నిధులు ప్రాంతీయ పార్టీలకు ఎలా వచ్చాయంటూ ఆయన అనుమానం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉండగా.. దేశం గురించి తప్ప తెలంగాణ గురించి మాట్లాడలేదన్నారు. సంక్రాంతి పండుగ అనంతరం రికార్డులను ఫోరెన్సిక్ ఆడిట్ కోసం ప్రైవేట్ సంస్థలకు ఇవ్వబోతున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. భూదాన్, దేవాదాయ, అసైన్డ్ భూముల్లో జరిగిన కుంభకోణాలన్నీ ఫోరెన్సిక్ ఆడిట్ ద్వారా బహిర్గమవుతాయని పేర్కొన్నారు. సిరిసిల్లలో 2 వేల ఎకరాల ప్రభుత్వ భూమి అన్యాక్రాంతమైందని తెలిపారు. రంగారెడ్డి, మెదక్, మేడ్చల్ జిల్లాల్లో జరిగిన భూ బాగోతం ఫోరెన్సిక్ ఆడిట్ తర్వాత వెలుగులోకి వస్తుందన్నారు. ఇక భూభారతి బిల్లు గవర్నర్ వద్ద ఉందని వివరించారు. గవర్నర్ నుంచి అనుమతి రాగానే గెజిట్ విడుదల అవుతుందని తెలిపారు. అయితే రూల్స్ ఫ్రేమ్ చేయడానికి రెండు నెలల సమయం పడుతుందన్నారు. విద్యుత్ కమిషన్ రిపోర్ట్ వచ్చింది.. ప్రభుత్వం లీగల్ ఒపినియన్ తీసుకుంటున్నదన్నారు.

అలాగే కాళేశ్వరం ప్రాజెక్ట్ కమిషన్ బహిరంగ విచారణ సైతం కొనసాగుతోందన్నారు. అయితే ఫోన్ ట్యాపింగ్ కేసు ఇంకా అవ్వలేదని స్పష్టం చేశారు. ఈ కేసు ఇంకా కొనసాగుతుందన్నారు. తాను మంత్రి అయిన తర్వాత.. మా జిల్లా మాజీ మంత్రి తాను ఎదురు పడలేదన్నారు.

అసలు ఉన్నాడా? లేడా అన్నట్లుగా ఉందన్నారు. ఫార్ములా కార్ల రేసు వ్యవహారంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఈ రోజు.. ఈడీ ఎదుట హాజరు కావాల్సి ఉంది. తనకు గడువు ఇవ్వాలని ఈడీని ఆయన కోరారు. దీంతో జనవరి 16వ తేదీన హాజరుకావాలని కేటీఆర్‌ను ఆదేశించారు.

## బిజెపి కార్యాలయంపై దాడిని ఖండించిన పిసిసి

(మొదటి పేజీ తరువాయి)

ఇలాంటి చర్యలకు పాల్పడడం తగదని ఆయన అన్నారు. యూత్ నేతలను పిలిచి వారిని మందలించనున్నట్లు మహేష్ కుమార్ గౌడ్ చెప్పారు. బీజేపీ నేతలు కూడా ఇలాంటి దాడులు చేయడం సరైన పద్ధతి కాదని ఆయన అన్నారు. బీజేపీ నేతల తీరును తీవ్రంగా ఖండిస్తున్నా అని ఆయన అన్నారు. ప్రజాస్వామ్య సంస్కృతి కాపాడాలని, శాంతి భద్రతల విషయంలో బీజేపీ నేతలు సహకరించాల్సిన అవసరం ఉందని కూడా మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. ప్రజాస్వామ్యంలో దాడులు పద్ధతి కాదన్నారు.

## నాంపల్లిలో ఉద్రిక్తత

(మొదటి పేజీ తరువాయి)

వద్ద తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. గాంధీ భవన్ ముట్టడించేందుకు బీజేపీ శ్రేణులు పెద్దఎత్తున రావడంతో ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. పెద్దఎత్తున గాంధీ భవన్ వద్దకు చేరుకున్న కాషాయం కార్యకర్తలు అక్కడ ఉన్న ఫ్లెక్సీలను చింపివేశారు. దీంతో తీవ్ర ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది. ఇరువర్గాల మధ్య పెద్దఎత్తున ఘర్షణ జరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో బీజేపీ శ్రేణులను అడ్డుకున్న పోలీసులు వారిని అరెస్టు చేశారు. తెలంగాణలో బీజేపీ కార్యాలయంపై కాంగ్రెస్ కార్యకర్తల దాడి తీవ్రరాజకీయ ప్రకంపనలు రేపుతోంది.ఈ ఘటనపై బీజేపీ నేతలు తీవ్రంగా స్పందిస్తూ, రాష్ట్రంలో శాంతి భద్రతలు పూర్తిగా అదుపు తప్పాయని కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.
ఈ దాడిని దురదృష్టకరంగా అభివర్ణిస్తూ, ప్రభుత్వ వైఫల్యాన్ని బహిర్గతం చేస్తున్నారు. దాడి అనం తరం, బీజేపీ కార్యకర్తలు గాంధీభవన్‌ను ముట్టడిం చేందుకు ప్రణాళిక సిద్ధం చేశారు.

# కళ్యాణలక్ష్మి, షాదీముభారక్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**తొర్రూర్ డివిజన్, వార్తా వేదిక సూర్య, జనవరి:07**

తొర్రూరు మండలంలోని ఎంపీడీఓ కార్యాలయంలో కల్యాణ లక్ష్మీ షాధిముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొని 70మంది లబ్ధిదారులకు మంజూరు అయిన 71,33,265 రూ, లను పంపిణీ చేసిన పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని ఝాన్సీ రెడ్డి ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ.. పేదల సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న పథకాలను ప్రశంసించారు.

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు ఎంతో మేలు చేస్తోందని, సమాజంలోని ప్రతి వర్గానికీ ఆర్థిక భద్రత కల్పించడం లక్ష్యంగా అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని చెప్పారు. కల్యాణ లక్ష్మి మరియు షాది ముబారక్ పథకాలు పేద కుటుంబాల్లో కూతుళ్ల పెళ్లిళ్ల కోసం ఆర్థిక సాయం అందించడం ద్వారా వారి జీవితాల్లో కొత్త వెలుగులు నింపుతున్నాయని వారు అభిప్రాయ పడ్డారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని రూపొందించినవని, వీటిని ప్రతి అర్హుడు సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. పేదలు, రైతులు, వృద్ధులు మరియు ఇతర వెనుకబడిన వర్గాలకు అండగా నిలుస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు స్థానిక ప్రజాప్రతినిధులు, మండల ముఖ్య నాయకులు, ప్రభుత్వ అధికారులు, లబ్ధిదారులు, గ్రామస్తులు, తదితరులు, పాల్గొన్నారు.

## బిజెపి మాజీ ఎంపీ రమేష్ బిధురిని
# వెంటనే బిజెపి పార్టీ నుండి సస్పెండ్ చేయాలి

**- తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్**





**ఎల్బీనగర్, వార్త వేదిక సూర్య, జనవరి 7:**
బిజెపి మాజీ ఎంపీ రమేష్ భిధురి దిష్టిబొమ్మ ను దహనం చేసి శాంతియుతంగా నిరసన తెలుపుతున్న యువజన కాంగ్రెస్ నాయకులపై కర్రలతో,రాళ్ళతో,కుర్చీలతో దాడికి పాల్పడిన బిజెపి నాయకులు అని దాడిని తీవ్రంగా ఖండిస్తు తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి మాట్లాడుతూ ప్రియాంక గాంధీ పై రమేష్ భిధురి చేసిన అనుచిత వ్యాఖ్యలు చాలా సిగ్గుచేటుగా ఉన్నాయని, బిజెపి నాయకులకు మహిళల పట్ల ఎలాంటి గౌరవం ఉందో ఈ వ్యాఖ్యలతోనే అర్ధం చేసుకోవచ్చని నాడు ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ , వైయస్సార్ హయంలో గాని నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హయాంలో గాని నాటి నుండి నేటి వరకు కాంగ్రెస్ పార్టీ మహిళలకు బ్రహ్మరథం పడుతూ రాజకీయంగా,ఆర్థికంగా మహిళలకు సముచిత స్థానం కల్పిస్తుంటే బిజెపి కేంద్ర ప్రభుత్వం మాత్రం మహిళలను కించపరుస్తూ మహిళలను స్వేచ్ఛగా నిర్భయంగా తిరిగే పరిస్థితి లేకుండా చేస్తున్నారని మండిపడ్డారు.బిజెపి పార్టీ అధిష్టానానికి మహిళల పట్ల ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న రమేష్ భీధురిని వెంటనే సస్పెండ్ చేసి,యావత్ మహిళలోకానికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు యువత మహిళలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.




## సీతాఫల్‌మండి డివిజన్ కార్పొరేటర్ డాక్టర్ హేమ సామలను కలిసిన యువ నేతలు

**సికింద్రాబాద్, జనవరి 7 (వార్త వేదిక సూర్య):**
సికింద్రాబాద్ నియోజవర్గం సీతాఫాల్మండి డివిజన్ కార్పొరేటర్ డాక్టర్ హేమ సామలను యువ నేతలు మేకల మహేష్, తెలుగు శ్రీకాంత్ ముదిరాజ్ వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.

## కాంగ్రెస్ కార్పొరేటర్లకు నిధులు మంజూరు చేయండి

**జిహెచ్ఎంసి కమిషనర్‌ను కోరిన ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి**

**ఎల్‌బి నగర్,జనవరి 7 (వార్త వేదిక సూర్య):**
కాంగ్రెస్ కార్పొరేటర్ల డివిజన్ లో అభివృద్ధి పనుల కోసం ప్రతి డివిజన్ కి రూ.10కోట్ల నిధులు కేటాయించాలని కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్



ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి కోరారు. మంగళవారం జిహెచ్ఎంసి కమిషనర్ ఇలంబర్తిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఒక్కొక్క డివిజన్ కు రూ .10కోట్ల చొప్పున నిధులను కేటాయించాలని ఈ సందర్భంగా కమిషనర్‌ను కోరడం జరిగింది.

## బిజెపి కార్యాలయంపై దాడి చేసిన గుండాలను వెంటనే అరెస్ట్ చేయ్యాలి

**తొర్రూర్ డివిజన్, జనవరి 7 (వార్త వేదిక సూర్య):**
బీజేపీ రాష్ట్ర కార్యాలయంపై దాడికి పాల్పడిన గుండాలను వెంటనే అరెస్టు చేయాలని తొర్రూర్ డివిజన్‌లోని బీజేపీ కార్యకర్తలు నిరసన – రాస్తారోకో చేయడం జరిగింది.ఈకార్యక్రమంలో బీజేపీ తొర్రూరు శాఖ



అధ్యక్షుడు పల్లె కుమార్, జిల్లా కార్యదర్శి,15వ వార్డు కౌన్సిలర్ కొలుపుల శంకర్, జిల్లా, మండల శక్తి కేంద్రం ఇంచార్జీలు మరియు వివిధ మోర్చాల బాధ్యులు బూత్ కమిటీ అధ్యక్షులు కస్తూరి పులేందర్, పైండ్ల రాజేష్, కాగు నవీన్,గడల శేఖర్,గట్ల భరత్,జలగం రవి, నూకల నవీన్,నడిగడ్డ సందీప్, శీలం శ్రీనాథ్,రాజ్ కుమార్, శ్రీనివాస్ చారి, కక్కెర్ల సురేష్,కడెం యాకయ్య,మచ్చ ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి కార్యాలయంపై
# దాడి చేసిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలి



**మొయినాబాద్,జనవరి 7 (వార్త వేదిక సూర్య):**
బీజేపీ రాష్ట్ర కార్యాలయంపై దాడికి పాల్పడిన గుండాలను వెంటనే అరెస్టు చేయాలని భారతీయ జనతా పార్టీ యువ నాయకులు డిమాండ్ చేశారు బిజెపి కార్యకర్తలపై కాంగ్రెస్ గుండాల దాడి ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నాం. ఈ దాడులు ప్రజాస్వామ్య విలువలను అపహాస్యం చేసేలా ఉన్నాయి. ఈ ఘటనలో బాధితులైన కార్యకర్తలకు భాజపా తరఫున సంపూర్ణ మద్దతు అందిస్తున్నాం కాంగ్రెస్ తక్షణం ఈ దాడులపై క్షమాపణ చెప్పి, దోషులను కఠినంగా శిక్షించాలి.ప్రజాస్వామ్య పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాల్సిన సమయం ఇది.ఈ దాడులను ఖండిస్తూ, భాజపా మండల సోషల్ మీడియా కన్వీనర్ మల్లేశ్ సంగేరి, చిల్కూర్ గ్రామ అధ్యక్షుడు గౌర యాదగిరి, యువ నాయకులు బండారి విక్రమ్ రెడ్డి, అభిలాష్ గౌడ్, వీరేశ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన
# దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్



**దేవరకొండ, జనవరి 7 (వార్త వేదిక సూర్య):**
దేవరకొండ పర్వత రావు చెరువు కట్ట నుండి చెన్నారం గ్రామం వరకు ఉన్న రోడ్డు నిర్మాణ పనులను మంగళవారం నాడు ప్రజా ప్రతినిధులతో కలిసి రోడ్డు పనులను పరిశీలించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

గత 10 సంవత్సరంలో పెండింగ్ లో ఉన్న రోడ్లను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో తీసుకోవస్తా అని ఎమ్మెల్యే బాలు నాయక్ పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో దేవరకొండ మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవ రెడ్డి దేవరకొండ ,మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహా, నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కామల వెంకటయ్య గౌడ్,మాజి జడ్పీటీసీ మారుపాకుల అరుణ సురేష్ గౌడ్,పట్టణ మాజీ సర్పంచ్ పున్న వేంకటేశ్వర్లు, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యూనుస్,మాజి ఎంపీపీ గోవింద్ యాదవ్,యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కొర్ర రాంసింగ్ నాయక్, యువజన కాంగ్రెస్ నియోజక వర్గ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ, కౌన్సిలర్ భూదేవి సైదులు, తౌఫిక్,యువ నాయకులు సుభాష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి రాష్ట్ర కార్యాలయంపై జరిగిన దాడికి పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ సమాధానం చెప్పాలి

**బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి పాలకూర రవి గౌడ్**

**నల్లగొండ టౌన్, జనవరి 7(వార్తా వేదిక సూర్య):**
బిజెపి రాష్ట్ర కార్యాలయంపై కాంగ్రెస్ కార్యకర్తలు పాల్పడిన దాడిపట్ల బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి పాలకూరి రవిగౌడ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ, ఈ దాడికి పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ బాధ్యత వహిస్తూ సమాధానం చెప్పాలని కోరారు. కార్యాలయాలపై రాళ్ళు, కోడిగుడ్లు వేయడాలు ప్రజా స్వామ్యంలో ఇది సమంజసం కాదని చట్ట వ్యతిరేక పనులను కాంగ్రెస్ పార్టీ ప్రోత్సహించడం మూరత్వ చర్య అని కాంగ్రెస్ పార్టీ



కార్యకర్తలను రవిగౌడ్ హెచ్చరించారు.. ఎవరైనా తప్పుడు వ్యాఖ్యలు చేసినట్లయితే ప్రజాస్వామ్య బద్ధంగా ఖండించాల్సినటువంటి అవసరం ఉందని ,అవసరమైతే చట్టపరంగా కూడా శిక్షించవచ్చు, అంతేకానీ రాష్ట్రంలో అధికారం చేతిలో ఉంది అని చట్టాన్ని చేతిలోకి తీసుకొని భయభ్రాంతులకు గురి చేస్తూ కార్యాలయాల పైన దాడులకు తెగబడడం ఇది దుర్మార్గమైన చర్యగా భావిస్తున్నామని రవి గౌడ్ తెలిపారు.. కార్యాలయం పైన దాడికి పాల్పడ్డ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను అరెస్టు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు.

## తెలంగాణ తొలి ముఖ్యమంత్రిని కేసీఆర్‌ని కలిసిన షేక్ ఇస్మాయిల్

**దేవరకొండ, (వార్త వేదిక సూర్య):**
దేవరకొండ నియోజకవర్గం బి.ఆర్.ఎస్ పార్టీ యువజన నాయకులు షేక్ ఇస్మాయిల్, మంగళవారం నాడు ఎర్రబెల్లి కెసిఆర్ వ్యవసాయ క్షేత్రంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌ని మర్యాదపూర్వకంగా కలిసి ఆశీర్వాదం తీసుకు న్నారు. రాబోయే స్టానిక ఎన్నికల్లో పార్టీ గెలుపుకై కష్టపడి పని చేయాలని, కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అబద్ధపు ప్రచారాలను తిప్పి కొట్టాలని గతంలో బిఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని కెసిఆర్ సూచించారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పట్ల ప్రజలు తీవ్రమైన వ్యతిరేకతతో ఉన్నారని, రాబోయే స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ గెలుపు ఖాయమని, పార్టీ కోసం కష్టపడే వారికి సరైన సమయంలో సరైన గుర్తింపు వస్తుందని తెలిపారు.








## టియుటిఎఫ్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా శాఖ స్టికర్ మరియు రాష్ట్ర వాల్ క్యాలెండర్ డైరీ ఆవిష్కరణ

**సికింద్రాబాద్, జనవరి 7 (వార్త వేదిక సూర్య):** టి యు టి ఎఫ్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా స్టికర్, రాష్ట్ర వాల్ క్యాలెండర్ డైరీ ను మంగళవారం కీసర మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో రాష్ట్ర అధ్యక్షులు రామినేని వెంకటేశ్వర్లు (RV), రాష్ట్ర సంయుక్త కార్యదర్శి టి.మోహన్ బాబు, రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.దశరథ కీసర మండల ప్రధాన కార్యదర్శి పి.శ్రీనివాస్, ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు టి ఆర్ టి ఎఫ్ జిల్లా అధ్యక్షులు యం. హరిశంకర్, మరియు పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులతో కలిసి ఆవిష్కరించారు.

## కాంగ్రెస్ నేతలకు
# కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి వార్నింగ్



**సికింద్రాబాద్, జనవరి 7 (వార్త వేదిక సూర్య):**
తమ పార్టీ కార్యాలయంపై కాంగ్రెస్ కార్యకర్తల దాడిని కేంద్ర మంత్రి బొగ్గు మరియు గనుగుల శాఖ మాత్యులు గంగరపు కిషన్ రెడ్డి ఖండించారు. కాంగ్రెస్ పార్టీ దుర్మార్గ రాజకీయాలు చేస్తుందాని మండిపడ్డారు. పోలీసు సమక్షంలోనే ఆ పార్టీ కార్యకర్తలు దాడిచేశారని ఆరోపించారు. ప్రభుత్వం ఏర్పడి ఒక సంవత్సరం ఆయనా కూడా ఎన్నికల్లో ఇచ్చిన ఒక్క హామీ కూడా నేర్వవేర్చలేదాని మండిపడ్డారు. అలాగే కాంగ్రెస్ నేతలు వారి తీరును మార్చుకోకపోతే పరిస్థితులు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు.

## లింఫాటిక్ ఫైలేరియాసిస్ నిర్మూలన వ్యూహం దృష్ట్యా, రక్త నమూనా సేకరణ సర్వేను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలి

**- కార్పొరేటర్ డా. హేమ సామల**

**సికింద్రాబాద్, జనవరి 7 (వార్త వేదిక సూర్య):** లింఫాటిక్ ఫైలేరియాసిస్ నిర్మూలన వ్యూహం దృష్ట్యా, రక్తనమూనా సేకరణ సర్వేను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని సీతాఫాల్మండి డివిజన్ కార్పొరేటర్ డాక్టర్ హేమ సామల అన్నారు.



మంగళవారం కుట్టి వెల్లోడి ఆసుపత్రిలో జరిగిన ఫైలేరియాసిస్ నిర్మూలన వ్యూహం దృష్ట్యా, రక్త నమూనా సేకరణ గురించి ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆమెతో మెడికల్ ఆఫీసర్ ప్రత్యూష, బిఆర్ఎస్ నాయకులు లక్ష్మి, సుజాత తదితరులున్నారు

## బిఆర్ఎస్ పార్టీతోనే అభివృద్ధి పనులు సాధ్యం

**- ఎమ్మెల్యే పద్మారావు గౌడ్**

**సికింద్రాబాద్, జనవరి 7 (వార్త వేదిక సూర్య):** బిఆర్ఎస్ పార్టీతోనే అభివృద్ధి పనులు సాధ్యమని మాజీ డిప్యూటీ స్పీకర్ సికింద్రాబాద్ శాసనసభ్యులు తిగుళ్ళ పద్మారావు గౌడ్ అన్నారు మంగళవారం రూ:10 కోట్ల రూపాయలతో నిర్మించిన



సివరేజ్ పైప్ లైన్ పనులు, రూ:18 లక్షల రపాయలతో నిర్మించిన సీసీ రోడ్ పనులను స్థానిక కార్పొరేటర్ డాక్టర్ హేమ సామల తో కలసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బెజ్జంకి రాజేష్, ఖుషి, స్థానిక నేతలు మహిళలు ఉన్నారు.

## పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన కార్పొరేటర్ కొంతం దీపిక

**సికింద్రాబాద్, జనవరి 7 (వార్త వేదిక సూర్య):** సికింద్రాబాద్ నియోజకవర్గం బండిమెట్ లో నూతనంగా నిర్మించిన యూజిడి పైప్ లైన్ పనులను మంగళవారం స్థానిక మోండా మార్కెట్ డివిజన్ కార్పొరేటర్ కొంతం దీపిక నరేష్ వివిధ అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... బీజేపీ పార్టీ తోనే అభివృద్ధి పనులు సాధ్యమని



ధీమా వ్యక్తంచేశారు. ఆమె వెంట స్థానిక నేతలు మహిళలు పాల్గొన్నారు

# బునాదిగాని కాలువ పనులను సత్వరమే పూర్తి చేయాలి

**ఆత్మకూర్( ఏం) జనవరి 8( వార్త వేదిక సూర్య):** మండలంలోని పల్లెర్ల గ్రామంలో రైతు సంఘం సభ్యత్వం చేర్పించారు. వారి సమస్యలను తెలుసుకొని చంద్రారెడ్డి మాట్లాడుతూ బీబీనగర్ మండలం మక్త అనంతారం నుండి అడ్డగూడూరు మండలం ధర్మారం వరకు 91 కిలోమీటర్ల పొడవున సాగే ఈ బునాదిగాని కాలువ పనులు గత 20 ఏళ్లుగా పాలకుల నిర్లక్ష్యంతో నత్తనడకన నడుస్తున్నాయన్నారు. ఇప్పటికే తవ్విన కాలువ సామర్థ్యాన్ని పెంచాలని ఎప్పుడో నిర్ణయం తీసుకున్నప్పటికీ అందుకు కావలసిన నిధులు మంజూరు చేయకపోవడం వల్ల పనులు పూర్తి కాలేదన్నారు.

కాంగ్రెస్ రెండు టర్ములు, టిఆర్ఎస్ రెండు టర్ములు, ప్రస్తుతం కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి సంవత్సరం పూర్తి అయినప్పటికీ కాలువ పనులను పూర్తి చేయడంలో తీవ్రమైన నిర్లక్ష్యాన్ని ప్రదర్శిస్తుందన్నారు. ఇట్టి కాలువకు నిధులు మంజూరైనవని ముఖ్యమంత్రి, ఎమ్మెల్యేలకు పాలాభిషేకాలు చేసినారే తప్ప కాలువలో తట్టెడు మట్టి తీయలేదన్నారు. ఇట్టి కాలువ వల్ల బీబీనగర్, భువనగిరి, వలిగొండ, మోటకొండూర్,



ఆత్మకూర్, మోత్కూర్, అడ్డగూడూర్ మండలాలకు సాగునీరు అందే అవకాశం ఉందన్నారు.

బస్వాపురం రిజర్వాయర్‌లోకి వచ్చే గోదావరి నదీజలాలను తుర్కపల్లి మండలం సంగ్యా తండ నుండి డైవర్షన్ కాలువ ద్వారా వడపర్తి కత్వలోకి మళ్లించి షామీర్పేట్ వాగు నుండి అనాజిపురం చెరువులోకి రప్పించడం ద్వారా ఈ ప్రాంత రైతాంగం గోదావరి జలాలతో సాగు చేసుకునే అవకాశం ఉందని అన్నారు. భువనగిరి, ఆలేరు, తుంగతుర్తి నియోజకవర్గాలకు సంబంధించిన ముగ్గురు ఎమ్మెల్యేలు మరియు భువనగిరి ఎంపీ అందరూ అధికార పార్టీకి సంబంధించిన వారే అయినప్పటికీ ఎందుకు పనులు పూర్తి చేయట్లేదో సమాధానం చెప్పాలన్నారు. ఈ కాలువ పూర్తి కావడం వల్ల వేలాది ఎకరాల భూమి సాగులోకి వచ్చేందుకు అవకాశం ఉందన్నారు. తక్షణమే కాలువ పనులు పూర్తి చేయాలని, లేదంటే తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో వృత్తి సంఘాల జిల్లా నాయకులు వేముల బిక్షం, రైతు సంఘం సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ వంటిపెంటి గోపాల్ రెడ్డి, మండల నాయకులు నాయిని రాంరెడ్డి, తుమ్మల సత్యనారాయణరెడ్డి, నాయిని కృష్ణారెడ్డి, కొమ్ము ఎల్లయ్య, రేసు యాదిరెడ్డి, లోడి గోపాల్, మధుసూదన్ రెడ్డి, జమ్ముల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం

**యాదాద్రి భువనగిరి బ్యూరో, (వార్త వేదిక సూర్య):** నాంపల్లి బిజెపి రాష్ట్ర కార్యాలయం పై కాంగ్రెస్, ఎన్ఎస్‌యుఐ గూండాలు చేసిన దాడికి నిరసనగా బిజెపి కార్యకర్తలు ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను మంగళవారం దగ్ధం చేశారు. పట్టణ బిజెపి శాఖ అధ్యక్షులు రత్నపురం బలరాం ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు జాయినపల్లి శ్యాంసుందర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మహేందర్ గుప్త మాట్లాడుతూ కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ కార్యకర్తలు తెలంగాణ బిజెపి రాష్ట్ర కార్యాలయం పై చేసిన దాడిని ఆయన తీవ్రంగా ఖండించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చ గా మోసం చేస్తూ పబ్బం గడుపుతున్న రేవంత్ రెడ్డి సర్కార్కు రోజులు దగ్గర పడ్డాయని అన్నారు.

వీధి రౌడీల్లాగా వ్యవహరిస్తున్న కాంగ్రెస్ కార్యకర్తలకు ప్రజలు తగిన గుణపాఠం చెబుతారు అని హెచ్చరించారు. దాడుల సాంస్కృతిని వీడకపోతే తగిన గుణపాఠం చెప్తావని కాంగ్రెస్ కార్యకర్తలను హెచ్చరించారు. ఖబర్దార్ ఇలాంటి పిచ్చి వేషాలు వేస్తే భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు ఊరుకోరని మేము జాతీయస్థాయిలో అధికారంలో ఉన్నామని మీరు కేవలం కొన్ని రాష్ట్రాలకే పరిమితమై ప్రాంతీయ పార్టీ హోదా కూడా లేకుండా



ఉన్నారని అన్నారు.

ఈ కార్యక్రమంలో మునిసిపల్ వైస్ చైర్మన్ మాయ దశరథ, పదరాజు ఉమా శంకర్ రావు, కౌన్సిలర్ లు ఉదయగిరి విజయ్ కుమార్, ఉదరి లక్ష్మీ సతీష్, జనగాం కవిత నరసింహచారి, యువ మోర్చా జిల్లా అధ్యక్షుడు పట్నం కపిల్, నీలం రమేష్, పట్టణ ప్రధాన కార్యదరర్శులు రాళ్లబండి కృష్ణచారి, రత్నపురం శ్రీశైలం, ఎంగిలి లక్ష్మణ్ ,యాట వెంకట్, ఎదగని సంతోష్, గౌటి రాజేష్,మంగు నరసింహారావు, కానుకుంట్ల రమేష్ దాసరి స్వామి, ఉషా కిరణ్, కొలిచెలిమా మల్లికార్జున్,గీస కొండల్, ఎర్రబెల్లి నాగరాజు, తుమ్మల నాగేష్, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థినీ విద్యార్థులకు న్యాయ విజ్ఞాన సదస్సులు

**యాదాద్రి భువనగిరి బ్యూరో, (వార్త వేదిక సూర్య):** జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ, యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ. జయరాజు సూచనల మేరకు, సంస్థ కార్యదర్శి వి.మాధవిలత ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థులకు న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. కార్యక్రమంలో న్యాయమూర్తి బాల్య వివాహాల నిషేధం, బాలకార్మిక నిర్మూలన, బాలలకు రాజ్యాంగ ప్రకారం ఉన్న హక్కులు, బాల బాలికలకు ఏర్పాటు చేసిన జాతీయ న్యాయ సేవ పథకం అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ రెడ్డి, ఉపాధ్యాయులు, పారా లీగల్ వాలంటీర్ రాంబాయి, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.





# తాగుబోతులకు అడ్డగా..
# సుద్దాల అంగన్వాడీ స్కూల్

**ఆదివారం వస్తే చాలు పగలు - రాత్రి తేడా లేకుండా స్కూల్ పరిహారంలో మద్యంబాబుల వీరంగం...**


**గుండాల, జనవరి 7(వార్త వేదిక సూర్య):** సుద్దాల అంగన్వాడీ స్కూల్ మందు బాబులకు క్యాంటీన్‌గా మారింది లోపల కుప్పల తెప్పలుగా ఖాళీ మద్యం సీసాలు దర్శనం ఇస్తున్నాయి. స్కూల్ పరిహారంలో తాగినా తాగుబోతులకు వెంటనె స్పందించి దుండగలని గుర్తించి 10,000 జరిమానా మరియు చర్యలు చేపట్టాలని కోరుకుంటున్నారు. గతంలో స్కూల్ లో మందు బాటిళ్లు కలకలం రేపింది. అర్ధరాత్రి దుండగులు గుర్తు తెలియని వ్యక్తులు అంగన్వాడీలో మందు బాటిళ్లు పగలగొట్టి గ్రౌండ్ లో వేసి రచ్చ రచ్చ చేశారు.దీంతో విద్యార్థులు భయాందోళనకు గుర అయ్యారు. నిన్న రాత్రి అంగన్వాడీ స్కూల్ ప్రాంగణంలో రెచ్చిపోయిన మందుబాబులు రాత్రిపూట విచ్చలవిడిగా తాగుబోతులు మందు తాగి మందు బాటిళ్లు, కూల్ డ్రింక్ బాటిల్స్, గ్లాసులు, చిప్స్ ప్యాకెట్లు,బటానీలపాకెట్లు,వాటర్ పాకెట్లు ఎక్కడికక్కడే పడవేసి వెళు తున్నారు. అంగన్వాడీ స్కూల్ అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో



విచ్చలవిడిగా సిట్టింగ్ చేస్తున్నారు.

ఎవరైన ఆకతాయులు చేశారా లేక ఎవరైనా కావాలని చేసారా లేదా ఎవ్వరి మీద అయిన కోపంతో చేసారా అని గ్రామస్తులు టీచర్లు చర్చించుకుంటున్నారు.స్కూల్ కు పిల్లలను పంపించేందుకు విద్యార్థులు తల్లిదండ్రులు భయపడుతున్నారు.

స్కూల్ యాజమాన్యం ప్రజలు విమర్శనాస్త్రాలు ఎక్కుపెడుతున్నారు. ప్రతిరోజు స్కూల్ ప్రాంగణంలో చాలా చోట్ల ఇలాంటి సంఘటనలు చూసి తాగుబోతులకు స్కూల్ అంటే భయం భక్తి



లేదని ఇలాంటి వారిని నియంత్రించే బాధ్యత అధికారులపై ఎంతైనా ఉందని ప్రజలు అంటున్నారు.బార్ లో ఏర్పాటు చేసినట్టుగా మందు బాబులు సీసాలు ఖాళీ చేసి విసిరారు.

మందు బాబులకు అంగన్వాడీ స్కూల్ అడ్డాగా మారింది. స్కూల్‌కి వచ్చే విద్యార్థులకు ఈ మందు బాటిళ్లను చూసి భయపడుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని విద్యార్థులు స్థానికులు కోరుతున్నారు.

# తెలంగాణ జెన్కోలో కెమిస్ట్ (టెక్నికల్ ఏఈ) ఉద్యోగం సాధించిన కోటమర్తి వాసి

**-పేదరికం చదువుకు ఆటంకం కాదని నిరూపించిన పేద విద్యార్థి**

**అడ్డగూడూరు, జనవరి7(వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూర్ మండలం కోటమర్తి గ్రామానికి చెందిన మందుల రామచంద్రయ్య, పుల్లమ్మ(కి.శే)లి కుమారుడు మందుల నరేష్, చదువంటేనే తెలియని నిరక్షరాస్య కుటుంబంలో జన్మించాడు.

నరేష్ పాఠశాల స్థాయి నుండి చదువుల్లో చురుకుగా ఉండేవాడు. 10వ తరగతి వరకు కోటమర్తి లోని ప్రభుత్వ పాఠశాలలోనే విద్యానభ్యశించాడు, ఆ తర్వాత తిరుమల గిరిలో ఇంటర్మీడియట్, డిగ్రీనిహైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటీ సైఫాబాద్ సైన్స్ కాలేజీ లో పూర్తి చేసాడు. విద్యా అంటేనే తెలియని కుటుంబం నుండివచ్చిన కూడా ఎంతో శ్రమపడి అహర్నిశలు కష్టపడి భారతదేశంలోనే ఉన్నత విద్యానందించే





గొప్పవాటిలో ఒకటైన ఐఐటి ముంబై లో పోస్ట్ గ్రాడ్యుయేట్ పట్టాను కెమిస్ట్రీలో పొందాడు.

విదేశాలలో పి. హెచ్.డి.అవకాశము వచ్చిన కూడా తల్లితండ్రుల కోసం వదులుకొని, కుటుంబ ఆర్థిక పరిస్థితులు తల్లి అనారోగ్యకారణవల్ల ప్రైవేట్ స్కూల్లలో, కాలేజీలలో జాబ్ చేస్తూ అంచెలంచెలుగా ఎదిగి కార్పొరేట్ కాలేజీ లో సం.30 లక్షలు సంపాదించేస్తాయికి వచ్చాడు.

కుటుంబానికి అండగా ఉంటూనె తల్లితండ్రుల కోరిక మేరకు గవర్నమెంట్ జాబ్ కోసం చదివి నేడు తెలంగాణ ప్రభుత్వం ప్రకటించి టీజీ జెన్కో లో కెమిస్ట్ విభాగంలో టెక్నికల్ ఏఈగా ఎంపికయ్యి ఎంతో మందికి ఆదర్శంగా నిలిచాడు. ఈ సందర్భంగా నరేష్ కుటుంబ సభ్యులకు తన ఉన్నత స్థాయికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేసాడు. ప్రభుత్వ ఉద్యోగం రావడంతో కుటుంబసభ్యులు, స్నేహితులు, గ్రామప్రజలు ఆనందంతో శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.







# క్రికెట్ క్రీడాకారులకు క్రీడాదుస్తులు అందచేసిన తడిసిన మల్లారెడ్డి

**ఆత్మకూరు(ఎం) జనవరి 7(వార్త వేదిక సూర్య):** మండలంలోని తుక్కాపురం గ్రామంలో క్రికెట్ ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో పొన్నగాని రవీందర్,కానుగంటి మహేష్, బడికే కార్తీక్ గార్ల స్మార కార్థం ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంటుకు భారతీయ జనతా పార్టీ జిల్లా నాయకులు



తడిసిన మల్లారెడ్డి క్రీడాకారులకు క్రీడా దుస్తులు అందజేశారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ యువకులకు క్రీడలు శారీరక దృఢత్వనికి మానసికోళ్ళాశానికి ఎంతో ఉపయోగ పడుతాయి అని అన్నారు ఈ కార్యక్రమంలోమారుపాక అంజయ్య, బత్తుల నరసింహ నెమ్మని గోపాల్, బద్దం మహేష్ రెడ్డి, ఆర్గనైజర్స్, తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయాల మౌలిక సమస్యలన్నింటినీ పరిష్కరిస్తా..

**- రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ డాక్టర్ రియాజ్**

**యాదాద్రి భువనగిరి బ్యూరో,(వార్త వేదిక సూర్య):** డా. రియాజ్ రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ డాక్టర్ రియాజ్, డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ లైబ్రరీస్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్లు , సెక్రెటరీలతో జనరల్ బాడీ మీటింగ్



మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ యాదాద్రి భువనగిరి చైర్మన్ అవైస్ రెహమాన్ చిస్తి, కార్యదర్శి యం. సుధీర్ పాల్గొన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థ చైర్మన్ అవేజ్ చిస్తి జిల్లాలోని గ్రంథాలయాలలో ఉన్న సమస్యలను రాష్ట్ర చైర్మన్ దృష్టికి తీసుకొచ్చారు. రాష్ట్ర గ్రంథాలయ పరిషత్ చైర్మన్ సానుకూలంగా స్పందించి సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

# ఉద్యమకారుల కల నెరవేరేనా?

**ప్రభుత్వం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసేదెప్పుడు ..?**

**వలిగొండ, జనవరి 7(వార్త వేదిక సూర్య):** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం త్యాగాలు చేసిన ఉద్యమకారుల కలనెరవేరేన అని తెలంగాణ ఉద్యమకారుల జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర కార్యదర్శి సంఘీశెట్టి క్రిస్టఫర్ అన్నారు ఆయన మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వం ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయడం ఎందుకు ఆలస్యం జరుగు తుందోనని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు ఉద్యమకారులకు ఇచ్చిన హామీ 25 వేల రూపాయల పెన్షన్ 250 గజాల ఇంటి స్థలం ఇచ్చి హామీ నెరవేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా ఉద్యమకారులకు ఇచ్చిన హామీపై స్పష్టమైన ప్రకటన చేయాలని ఆయన అన్నారు త్యాగాలు ఉద్యమకారులు లేనిదే రాష్ట్రం రాలేదు అనేది గుర్తించుకోవాలని అలాంటి త్యాగాలు చేసిన వారిని నిర్లక్ష్యం చేయడం తగదని ఆయన అన్నారు.



# గంజాయితో పట్టుబడిన యువకులు అరెస్ట్

**- రిమాండ్‌కు తరలింపు**

**రామన్నపేట, జనవరి 7( వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేటలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద సోమవారం వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా చిట్యాల వైపు నుండి వలిగొండ వైపుకు ఒక హొండా షైన్ బైక్‌పై ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా వస్తుండగా వారిని పట్టుబడి చేసి తనిఖీ చేయగా వారి వద్ద 3760 గ్రాముల గంజాయి దొరికినది. వీరు కొంచెం విజయకుమార్ తండ్రి శ్రీను గ్రామము తుమ్మలగూడెం, సిరిగిరి బోయక్ తండ్రి కిష్టయ్య వలిగొండ గ్రామానికి చెందినవారు. రామన్నపేట పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి రామన్నపేట సీఐ ఉత్తర్వుల మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టి అట్టి ఇద్దరి వ్యక్తులను రిమాండ్‌కు తరలించారు. వలిగొండ మండలం టేకుల సోమవారం గ్రామానికి చెందిన దుర్గ ప్రసాద్ తప్పించుకొని పారిపోగా తేదీ 7 జనవరి 2025 మంగళవారం రోజున అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు వలిగొండ ఎస్సై వి యుగేందర్ తెలిపారు.




## ఈనెల 11, 17 తేదీలలో టెక్నికల్ కోర్సు సర్టిఫికెట్ పరీక్షలు

**యాదాద్రి భువనగిరి బ్యూరో,(వార్త వేదిక సూర్య):**
యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని టెక్నికల్ కోర్సు- సర్టిఫికేట్ పరీక్షలు ఈనెల 11, 17 తేదీల్లో నిర్వహిస్తున్న విద్యాశాఖ అధికారి సత్యనారాయణ తెలిపారు.
పరీక్షల నిర్వహణకై జిల్లా కేంద్రంలోని రెండు సెంటర్ల ఏర్పాటు చేశారు.

1. ప్రభుత్వ ఉన్నత పాఠశాల, బీచ్ మహల్లా,
2. ప్రభుత్వ ఉన్నత పాఠశాల (జూ. కా), భువనగిరి.

డ్రాయింగ్ లోయర్ అండ్ హయ్యర్, టైలరింగ్ ఎంబ్రాయిడింగ్ లో లోయర్ అండ్ హయ్యర్ పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. పరీక్షలు రాసే అభ్యర్థులు హాల్ టికెట్ డౌన్లోడ్ చేసుకుని పరీక్షలకు హాజరు కావాలని, పూర్తి వివరాలకు ఏ సి జి ఈ కె. రఘురాం రెడ్డి సెల్ : 9912096416 నెంబర్ ను సంప్రదించాలని తెలిపారు.

## విపంచి ఫౌండేషన్ వారి చేయూత

**రామన్నపేట, జనవరి 7(వార్త వేదిక సూర్య):** విపంచి ఫౌండేషన్ వారు మంగళవారం ప్రాథమిక పాఠశాల ఎల్లంకిలో నాలుగో తరగతి చదువుతున్న విద్యార్థులకు గురుకుల మెటీరియల్‌ను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు పల్లె మోహన్ రెడ్డి అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కే.శేఖర్ పాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలు ఫౌండేషన్లు నిర్వహించడం ద్వారా ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం కావడంతోపాటుగా పేద విద్యార్థులకు సహకారం సహాయం అందించినవారు అవుతారని తెలియజేశారు. విపంచిఫౌండేషన్ చైర్మన్ శ్రీ అనుముల శ్రీనివాస్ మాట్లా



డుతూ పేద ప్రజలు చదువుతున్న ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి పరచడానికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలియజేశారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి, విద్యార్థుల ప్రగతికి తమ వంతు సహాయ సహకారం అందిస్తామని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో విపంచి ఫౌండేషన్ సభ్యులు కూరెళ్ళ నరసింహ చారి, లక్ష్మణా చారి, నకిరేకంటి సతీష్, అదేవిధంగా పాఠశాల ఉపాధ్యాయులు సోమిరెడ్డి, బిక్షమయ్య, సువర్ణ, వెంకటయ్య, మాధవి పాల్గొన్నారు.

## వెల్లంకి ఫోటోగ్రాఫర్ కాట్రేగు సంజీవకు జాతీయ అవార్డు

**రామన్నపేట బీజనవరి 7(వార్తా వేదిక సూర్య):**
హుస్సేన్ ఖాన్ 7వ నేషనల్ వర్క్ షాప్ ఒడిస్సా బోండాస్ జనవరి 5, 6 రెండు రోజులు జరిగిన వర్క్ షాప్ వివిధ రాష్ట్రాల నుండి ఫోటోగ్రాఫర్లు పాల్గొనడం జరిగింది.




అంతరించిపోతున్న గిరిజన జాతి నందు బోండా తెగను వారి యొక్క సాంప్రదాయ వేషధారణ నృత్యాలు జీవనశైలి విధానాలపై ఒడిశా రాష్ట్రం పరిసర ప్రాంతాలలో ఫోటో వర్క్ షాప్ నిర్వహించడం జరిగింది. దీనికి గౌరవ అధ్యక్షతన హుస్సేన్ ఖాన్ స్వయంగా పాల్గొనడం జరిగింది. ఆయనతోపాటు ఏఆర్పిఎస్ ఎఫ్ఆర్పిఎస్ ఏఎఫ్ఐపి ఎఫ్ఐపి మెంబర్స్ వివిధ రాష్ట్రాల నుండి ప్రొఫెషనల్ ఫోటోగ్రాఫర్స్ ఫోటో జర్నలిస్టు ప్రొఫెషనల్ ఫోటోగ్రాఫర్స్ ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అవార్డు ప్రధాన ఉత్సవంలో మాట్లాడుతూ తీసిన చిత్రాల గురించి వివరిస్తూ కొందరి లోపాలను వివరించి పొరపాట్లను సరి చేసుకుని తరువాతి వర్క్ షాపు నందు కష్టపడి పనితీరును మెరుగుపరచుకోవాల్సిందిగా హుస్సేన్ ఖాన్ వివరించడం జరిగింది.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎం.ఎల్.ఏ గాదరి కిషోర్ కుమార్

**అడ్డగూడూర్ జనవరి7(వార్త వేదిక సూర్య):** మండల పరిధిలోని కోటమర్తి గ్రామంలో మాజీ జెడ్పిటిసి శ్రీ రాముల జ్యోతి తల్లి చిప్పలపల్లి పెద్ద ఎల్లమ్మ ఇటీవలే మరణించగా



వారి చిత్రపటానికి పూలమాలావేసి నివాళులార్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు డా. గాదారి కిషోర్ కుమార్ ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి శ్రీ రాముల జ్యోతి అయోధ్య బి. ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి మాజీ ఎం.పి.పి దర్శనాల అంజయ్య సింగిల్ విండో మాజీ చైర్మన్ పొన్నాల వెంకటేశ్వర్లు సీనియర్ నాయకులు పాశం విష్ణువర్ధన్ జక్కుల యాదయ్య మందుల కిరణ్ మహేష్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## బిజేపి రాష్ట్ర కార్యాలయంపై దాడి చేసిన వారిని అరెస్ట్ చేయాలి

**ప్రశ్నిస్తే దాడులు చేస్తారా : బిజెపి మోటకొండూరు మండల ప్రధాన కార్యదర్శి యేల్లంల శ్రీధర్ రెడ్డి**

**బిజెపి కార్యకర్తలు తలుచుకుంటే కాంగ్రెస్ కార్యకర్తలు రోడ్లపై తిరగలేరు**

**మోటకొండూరు/వార్తా వేధిక సూర్య:**
నాంపల్లి లోని బిజెపి రాష్ట్ర కార్యాలయంలో దాడి చేసిన యూత్ కాంగ్రెస్ నాయకులను వెంటనే ప్రభుత్వం అరెస్టు చేయాలని బిజెపి మోటకొండూరు మండల ప్రధాన కార్యదర్శి యెల్లంల శ్రీధర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎన్నికల హామీలపై నిలదీస్తే దాడులు చేయడం సిగ్గూ చేటని అన్నారు. ప్రజా స్వామ్య ప్రభుత్వంలో బిజెపి కార్యాలయంలో పై,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు పై దాడి చేయడం హేయమైన చర్య అని అన్నారు. దాడి మోటకొండూరు మండల బిజెపి తరుపున కడిస్తున్నం అని అన్నారు. ఈ దాడి వెనుక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హస్తం ఉందని అన్నారు. ప్రశ్నిస్తే దాడులు చేయించడం పిరికి పంధ చర్యలుగా భావిస్తున్నాం అని అన్నారు. యూత్ కాంగ్రెస్ నాయకులు కర్రలతో ,రాళ్ళతో దాడి చేస్తుంటే పోలిసులు అదుపు చేయాల్సింది పోయి ప్రేక్షక పాత్ర వహించడం ఆశ్చర్యానికి గురిచేస్తుంది అని అన్నారు. అధికార పార్టీకి పోలిసులు తొత్తులుగా వ్యవహరిస్తే ప్రభుత్వాలు ఎప్పుడు ఒకేలా ఉండవు అని గుర్తు పెట్టుకోవాలని సూచించారు. దాడులు



సంస్కృతి కి తెర లేపితే బిజేపి కార్యకర్తలు తలచుకుంటే కాంగ్రెస్ కార్యకర్తలను రోడ్లపై తిరగనియ్యం అని హెచ్చరించారు. పోలిసులు వెంటనే దాడి పాల్పడిన వారిని అరెస్టు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

## ప్రశ్నిస్తే దాడులు చేస్తారా..?

**బిజేపి రాష్ట్ర కార్యాలయంపై దాడి చేసిన వారిని అరెస్ట్ చేయాలి**

**బిజెవైఎం జిల్లా నాయకులు భూరెడ్డి జనమేజయ రెడ్డి**

**బిజెపి కార్యకర్తలు తలుచుకుంటే కాంగ్రెస్ కార్యకర్తలు రోడ్లపై తిరగలేరు**

**మోటకొండూరు,జనవరి 7(వార్త వేదిక సూర్య):**
నాంపల్లి లోని బిజేపి రాష్ట్ర కార్యాలయంలో దాడి చేసిన యూత్ కాంగ్రెస్ నాయకులను వెంటనే ప్రభుత్వం అరెస్టు చేయాలని బీజేవైఎం యాదాద్రి భువనగిరి జిల్లా నాయకులు భూరెడ్డి జనమే జయరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎన్నికల హామీలపై నిలదీస్తే దాడులు చేయడం సిగ్గూ చేటని అన్నారు. ప్రజా స్వామ్య ప్రభుత్వంలో బిజేపి కార్యాలయంలో పై,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు పై దాడి చేయడం హేయమైన చర్య అని అన్నారు. దాడి బీజేవైఎం తరుపున కడిస్తున్నం అని అన్నారు. ఈ దాడి వెనుక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హస్తం ఉందని అన్నారు. ప్రశ్నిస్తే దాడులు చేయించడం పిరికి పంధ చర్యలుగా భావిస్తున్నాం అని



అన్నారు. యూత్ కాంగ్రెస్ నాయకులు కర్రలతో, రాళ్ళతో దాడి చేస్తుంటే పోలిసులు అదుపు చేయాల్సింది పోయి ప్రేక్షక పాత్ర వహించడం ఆశ్చర్యానికి గురిచేస్తుంది అని అన్నారు. అధికార పార్టీకి పోలిసులు తొత్తులుగా వ్యవహరిస్తే ప్రభుత్వాలు ఎప్పుడు ఒకేలా ఉండవు అని గుర్తు పెట్టుకోవాలని సూచించారు. దాడులు సంస్కృతికి తెర లేపితే బిజేపి కార్యకర్తలు తలచుకుంటే కాంగ్రెస్ కార్యకర్తలను రోడ్లపై తిరగ నియ్యం అని హెచ్చరించారు. పోలిసులు వెంటనే దాడి పాల్పడిన వారిని అరెస్టు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.



## గుండాల మండల ఆర్యవైశ్య సంఘం నూతన క్యాలెండర్ 2025 ఆవిష్కరణ

**గుండాల, వార్త వేదిక సూర్య జనవరి 07:** మంగళవారం ఆర్యవైశ్య సంఘం నూతనంగా సుద్దాల గ్రామంలో క్యాలెండర్ ఆవిష్కరణ నూతన సంవత్సరం 2025 క్యాలెండర్ ని మండల గుండల సుద్దాల గ్రామంలో ఆర్యవైశ్య సంఘం నూతన క్యాలెండర్ 2025 ఆవిష్కరణ మంగళవారం సుద్దాల గ్రామంలో మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ గడ్డమీది పాండరీ చేతుల మిదిగా జరిగింది ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి కాసం నగేష్, గుండాల మండల ఆర్యవైశ్య సంఘం సభ్యులు కాసం లక్ష్మీనారాయణ, కాసం సత్తయ్య, కాసం శీను, కొత్తపెల్లి రాములు, కొత్తపెల్లి కృష్ణమూర్తి, కందుకూరి సత్తయ్య, కాసం సత్తయ్య లచే క్యాలెండర్ ఈ అవిస్కరణ జరిగింది. ఈ సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి కాసం నగేష్,వారు మాట్లాడుతూ ప్రజలకు సమాజానికి ఉపయోగపడే పండుగలు సమయం వారాలు ఈ క్యాలెండర్ లో ఉన్నాయి అన్నారు.

## ప్రభుత్వ విప్ ఐలయ్య క్యాలెండర్ ఆవిష్కరించిన ఆలేరు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పచ్చిమట్ల మదార్ గౌడ్

**మోటకొండూరు/వార్తా వేధిక సూర్య:**
మోటకొండూరు మండల కేంద్రంలో ప్రభుత్వ విప్ ,ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య నూతన క్యాలెండర్ నీ మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద ఆలేరు మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పచ్చిమట్ల మదార్ గౌడ్ , డైరెక్టర్ తండా పాండురంగయ్య గౌడ్, యువజన కాంగ్రెస్, కాంగ్రెస్ కార్యకర్తలతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు భూమండ్ల అశోక్, కొల్లూరు యాదగిరి, కొల్లూరి బిక్షపతి, కురుమ సంఘం అధ్యక్షులు బాల్ద సిద్ధులు, మాజీ ఎంపిటిసి బాల్ద రామకృష్ణ, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు జూకంటి మధు, భూమండ్ల శ్రీనివాస్,మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బుగ్గ కొమురయ్య, భూమండ్ల ఇస్తారి, బుగ్గ సిద్దులు, మోటే సిద్ధులు, వడ్డెబోయిన శ్రీనివాస్, బోలగాని జంగలు, లోడె మల్లేష్, సీసా ఇస్తారి, కట్కూరి రఘు, జినుకల శ్రీనివాస్,యువజన నాయకులు వట్టిపల్లి మధు, బాల్ద మధు, గవ్వల సిద్ధులు, కొల్లూరి రంజిత్, రేగు మణికంఠ, భూమండ్ల ఉమేష్ తదితరులు పాల్గొన్నారు.



## విట్టల్ వ్యాఖ్యలను ఖండిస్తున్నాం..

**- జాతీయ మాల మహానాడు నేషనల్ స్టీరింగ్ కమిటీ మెంబర్ గోలి సైదులు**

**నల్లగొండ టౌన్, జనవరి 7(వార్తా వేదిక సూర్య):**
అంబేద్కర్ వాదులపై ఇష్టానుసారంగా మాట్లాడితే సహించబోమని జాతీయ మాల మహానాడు నేషనల్ స్టీరింగ్ కమిటీ మెంబర్ గోలి సైదులు హెచ్చరించారు. నల్లగొండ మాల అంబేద్కర్ సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం డిఎస్పీకి వినతిపత్రం అందజేశారు.

అనంతరం సీనియర్ జర్నలిస్టు విట్టల్ చేసిన వ్యాఖ్యలపై ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ.. ఆగస్టు ఒకటవ తేదీ 2024 సంవత్సరంలో ఎస్సీ వర్గీకరణ విషయంపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును వ్యతిరేకిస్తూ మాల సంఘాలు మాల అనుబంధ సంఘాలు అన్ని కలిసి సుప్రీంకోర్టు సూచనల తోటి కాదు రాజ్యాంగబద్ధంగా, శాస్త్రీయ బద్ధంగా, ఎంపరికల్ డాటా తీసుకోని వర్గీకరణ జరగాలన్నారు, మాల



సంఘాలు అన్ని ఎస్సీ వర్గీకరణ కావాలని పోరాటం చేస్తున్న మందకృష్ణ మాదిగకు బీసీ సామాజిక వర్గం నాయకులు మద్దతు తెలుపుతున్నట్టు ఒక బూచిని చూపించి అక్కడ మాట్లాడినటువంటి జర్నలిస్టు విటల్ తన నోటికి వచ్చినట్టు ఇష్టానుసారంగా మాట్లాడిన సందర్భాలలో సామాజిక తెలంగాణ ద్రోహులు సామాజిక న్యాయాన్ని దోచుకుంటున్న స్మగ్లర్లు రాజ్యాంగ వ్యతిరేక శక్తులు ప్రజాస్వామ్య వ్యతిరేక మాఫియా లంటూ అనుచితల వ్యాఖ్యలు చేసి ఎస్సీ వర్గీకరణ ను వ్యతిరేకిస్తున్న వారందరినీ సామాజిక బహిష్కరణ చేస్తున్నట్టు మాట్లాడడం భావ్యం కాదన్నారు మాలలను ఎంత అవాంఛనీయంగా మాట్లాడిన మాటలు ఖండిస్తూ తను చేసిన ఆరోపణలను నిజం చేయకపోతే నిరూపించకపోతే దళిత సామాజిక వర్గం ఊరుకునే ప్రసక్తే లేదన్నారు.

ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు బోగారి విజయ్ కుమార్, మాలల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు అద్దంకి రవి, కున యాదయ్య, గండమల్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు,

## ఇండస్ట్రియల్ ద్వారా అమలయ్యే సబ్సిడీలు యధావిధిగా కొనసాగించాలి

**పాలడుగు నాగార్జున కె వి పి ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డిమాండ్**

**నల్లగొండ టౌన్, జనవరి 7(వార్తా వేదిక సూర్య):**
నిరుపేదలకు నిరుద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సబ్సిడీ ద్వారా వాహనాలు/పరిశ్రమలు/స్వయం ఉపాధి పథకాలకు ఇచ్చే సబ్సిడీ యధావిధిగా అమలు చేయాలనీ కులావివక్ష వ్యతిరేక పోరాట సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పాలడుగు నాగార్జున డిమాండ్ చేశారు. ఈరోజు నల్గొండ కె వి పి ఎస్ కార్యాలయం పత్రిక విలేకరుల సమావేశం నిర్వహించారు. పాలడుగు నాగార్జున రాష్ట్ర ఉపాధ్యక్షులు జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీను, రాష్ట్ర కమిటీ సభ్యులు రేమిడాలా పరుశరాములు కలిసి మీడియా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తేదీ 01/12/2024 నుండి టాక్సీ మరియు మోటారు క్యాబ్ సబ్సిడీలు ఎస్సి/ఎస్టి, పిహెచ్సి లబ్ధిదారులకు నిలిపి వేస్తున్నట్లు ప్రకటించడం అన్యాయమన్నారు. ఇప్పటికే గత మూడు సంవత్సరాలుగా సబ్సిడీలు రావడం లేదని తెలిపారు. బ్యాంకులకు రుణాలు కట్టలేకపోవడం వలన జప్తు చేస్తున్న ఘటనలు జరిగాయాన్ని తెలిపారు. ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాల వలన




పేద కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితి ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ ఇందిరమ్మ రాజ్యం తెస్తున్నామని పేదరికం లేకుండా చేస్తామని వాగ్దానం చేసి నేడు పేదల పొట్టలు కొడుతున్నారని, నిరుద్యోగుల పాలిట శాపంగా మారిందని ఆవేదన వ్యక్తం చేయడం జరిగింది. దళిత, గిరిజన, వికలాంగులతో కలిపి జిల్లా పరిశ్రమల ఆఫీస్ ముందు నిరసన దిక్షలు చేయమున్నట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ప్రజలను సమీకరించి ధర్నాలు, రాస్తా రోకోలు ఉద్యమాలు నిర్వహిస్తామని తెలిపారు.



## ఫోటో గ్రాఫర్‌ను సన్మానించిన ఎమ్మెల్యే వేముల వీరేశం

**నల్లగొండ టౌన్, జనవరి 7(వార్తా వేదిక సూర్య):**
నకిరేకల్ పట్టణానికి చెందిన ప్రముఖ ఫోటో గ్రాఫర్ గునుగుంట్ల మనోహర్ కి జాతీయ స్థాయి ఫోట గ్రఫి లో అవార్డు వచ్చిన సందర్భంగా వారిని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేసారు.











## పలువురి కుటుంబ సభ్యులను పరామర్శించిన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

**నల్లగొండ టౌన్, జనవరి 7(వార్తా వేదిక సూర్య):**
నకిరేకల్ నియోజకవర్గం లోని పలువురి కుటుంబ సభ్యులను నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం మంగళవారం పరామర్శించారు. నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని 19వ వార్డుకి చెందిన గందమల్ల మమత అనారోగ్యంతో మరణించగా వారి మృతదేహానికి నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పూలమాల వేసి, నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చి,



ఆర్థికసహాయం అందజేశారు. అనంతరం నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డుకి చెందిన చిలుకూరి శ్రీనివాస్ మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చి, ఆర్థికసహాయం అందజేశారు. అనంతరం. కేతేపల్లి మండలం రాయపురం గ్రామానికి చెందిన జోసెఫ్ అనారోగ్యంతో మరణించగా వారి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు.. అనం తరం నకిరేకల్ మండలం నెల్లిబండ గ్రామానికి చెందిన ఆడెపు లక్ష్మమ్మ అనారోగ్యంతో మరణించగా వారి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు.

## అర్హులైన పేదలందరికీ లబ్ది చేకూరుస్తాం

**- నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం**

**నకిరేకల్, జనవరి 7(వార్త వేదిక సూర్య):** అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లలను కేటాయిస్తాం అని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు, మంగళవారం నకిరేకల్ పట్టణంలోని ఎం పి డి ఓ కార్యాలయం లో ఇందిరమ్మ మోడల్ హౌస్ నిర్మాణ పనులకు



శంకుస్థాపన చేశారు.. ఈ కార్యక్రమంలో స్థానిక మున్సిపాలిటీ చైర్మన్ చెవుగోని రజిత – శ్రీనివాస్, అధికారులు, స్థానిక కౌన్సిలర్లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చిన్న అడిశర్లపల్లి ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ ఎన్నిక

**దేవరకొండ జనవరి 7 న్యూస్ (వార్త వేదిక సూర్య):**
దేవరకొండ నియోజకవర్గం కొండమల్లేపల్లి మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు ఎదుల ఎల్లయ్య మాదిగ ఆధ్వర్యంలో చిన్న ఆడశర్ల పల్లి గ్రామ శాఖ అధ్యక్షులు గా గడ్డం గిరి బాబు మాదిగ, ఉపాధ్యక్షులు కూర పెద్ద సైదయ్య మాదిగ, వంగూరి ఆంజనేయులు మాదిగ, కార్యదర్శి కూర రమేష్ మాదిగ, సహాయ కార్యదర్శి వంగూరి చిన్న వెంకటయ్య



మాదిగ, కోశాధికారి కూర కృష్ణ మాదిగ గార్లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రచార కార్యదర్శి ఆదిరాల రమేష్ మాదిగ , మండల సహాయ కార్యదర్శి కూర సాలయ్య మాదిగ, గౌరవ అధ్యక్షులు చిన్న అడిసర్లపల్లి మాజీ సర్పంచ్ గడ్డం శ్రీరాములు మాదిగ, గౌరవ సలహాదారులు కూర దేవేందర్ మాదిగ.
కార్యవర్గ సభ్యులు: ఆడెపు ఇద్దయ్య మాదిగ , గడ్డం వెంకటయ్య మాదిగ, వంగూరి శివ మాదిగ, కూర ఇద్దయ్య మాదిగ, గడ్డం నర్సింహా మాదిగ, ముదిగొండ సాగర్ మాదిగ, అన్నేపాక ముత్యాలు మాదిగ,లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## జన్కోలో ఏఈ ఉద్యోగం సాధించిన రమావత్ మనీషా

**దేవరకొండ జనవరి 7(వార్తా వేదిక సూర్య):** కోరుకొండ నియోజకవర్గంలోని కొండమల్లేపల్లి మండల పరిధిలోని కొలుముంతల పహాడ్ గ్రామపంచాయతీ పరిధిలో గల మంత్ర్య తండ గ్రామానికి చెందిన రమావత్ వస్త్రం శారదల కుమార్తె రమావత్ మనీషా ఏఈ ఉద్యోగం సాధించారు. మండల పరిధిలోని మారుమూల గిరిజన తండాకు చెందిన మనీషా చదువుపై మక్కువతో ఉద్యోగం సాధించాలనే పట్టు దలతో చదివి సోమవారం శ్రీశైలంలో బాధ్యతలు స్వీకరించారు. వస్త్రం తల్లిదండ్రులు వ్యవసాయం చేసుకుంటూ తమ ముగ్గురు పిల్లలు చదివించారు. మనిషా ప్రాథమిక విద్యను 5వ తరగతి వరకు కొలుముంతలపాడులోని ప్రభుత్వ ప్రైమరీ స్కూల్లో ,ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు కొండమల్లేపల్లి లోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, ఇంటర్ హైదరాబాద్లోని వికాస్ కళాశాలలో పూర్తిచేసి, బీటెక్ ఖాదర్ మెమోరియల్ కాలేజీలో పూర్తి చేశారు. పెద్ద కుమారుడు సురేష్ కేరళలో సాఫ్ట్వేర్ ఉద్యోగం చేస్తున్నాడు. చిన్న వయసులో గిరిజన బిడ్డ ఏఈ ఉద్యోగం సంపాదించడం పై బంధుమిత్రులు, నాయకులు కొండ మల్లేపల్లి ప్రజలు మనీషాను అభినందనలు తెలిపారు.




# అంగన్వాడీలకు కనీస వేతనం 26 వేలు ఇవ్వాలి

### నల్లగొండ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు అంగన్వాడీల ధర్నా

### పల్లా దేవేందర్ రెడ్డి ఏఐటీయూసీ కార్యదర్శి

**నల్లగొండ టౌన్, జనవరి 7(వార్తా వేదిక సూర్య):**
తెలంగాణ రాష్టం లో గల ఐసి డి ఎస్ లో పని చేస్తున్న అంగన్వాడీ టీచర్స్ & హెల్పర్స్కు ప్రభుత్వం కనీస వేతనం 26 వేలు వేతనం ఇవ్వాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి, అంగన్వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు పల్లా దేవేందర్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం ఏఐటియుసి ఆధ్వర్యంలో నల్లగొండ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు అంగన్వాడీలు ధర్నా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ..

మినీ నుండి పదోన్నతి పొందిన వారికీ పెంచిన గౌరవ వేతనం 9 నెలలు పెండింగ్లో ఉన్నాయని వాటిని తక్షణమే ఇవ్వాలనీ అంగన్వాడీ టీచర్స్కు సూపర్వైజర్ పదోన్నతి కల్పించాలి అని ఆయన ప్రభుత్వాన్ని కోరారు.జి పి యాప్ సడలించాలని రిజిస్టర్ల పైన స్పష్టత ఇవ్వాలి, పెండింగ్లో ఉన్న ఇంటి అద్దె లు , గ్యాస్ బిల్స్ , ఆరోగ్య లక్మి బిల్స్ , ఈవెంట్ బిల్స్, స్టేషనరీ బిల్స్, తక్షణం విడుదల చేయాలని ఆయన కోరారు. మెనూ ఛార్జి లు 10 ఏళ్ల క్రితం ఉన్న మార్కెట్ రేట్లు ప్రకారం ఉన్నాయి ప్రస్తుత మార్కెట్ లో కూరగాయలు ధరలు , సరుకులు ధరలు ఆకాశాన్ని అంటుచున్నవి కావున గర్భిణీ కు బాలింత కు 20 రూపాయలు చిన్నారులు కు




15 రూపాయలు మెనూ పెంచాలి అని కోరారు .,అంగన్వాడీ కేంద్రాలు కు కరెంట్ , త్రాగునీరు , మరుగు దొడ్లు , నూతన భవనాలు కట్టించాల అని , గర్భిణీ స్త్రీ లు కూర్చునేదుకు చైర్స్ అందించాలి అని , సెంటర్ లకు వంట పాత్రలు , షోప్స్ , చాపలు , ఛార్ట్స్ , అందించాలి అని అన్నారు .,రిటైర్మెంట్ బెనిఫిట్స్ టీచర్ కు 10 లక్షలు , ఆయాకు 5 లక్షలు రూపాయలు ఇవ్వాలని కాళిగా ఉన్న టీచర్స్ & హెల్పర్స్ భర్తీ చెయ్యాలి అని కోరారు. కేంద్ర ప్రభుత్వం ఐసిడిఎస్ నిర్వీర్యం చేసే కుట్రలో భాగంగా బడ్జెట్ కేటాయింపులు తగ్గిస్తూ వస్తుందని ఆరోపించారు ఐసిడిఎస్ పరిరక్షణ కోసం పోరాటాలను తీవ్రతరం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. నల్లగొండ కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి అనంతరం ఏవో మోతిలాల్కి మెమోరాండం అందజేసారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు కేఎస్ రెడ్డి గీత పని వారల సంఘం జిల్లా కార్యదర్శి పి వీరస్వామి తెలంగాణ అంగన్వాడి టీచర్ మరియు హెల్పర్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షురాలు ఏం శాంతకుమారి. నేనావత్ విజయ అంజలి ఏ యాదమ్మ కవిత జయమ్మ భాగ్యమ్మ జయమ్మ పద్మ వసీమా బేగం స్వప్న నిర్మల సరస్వతి భారతి సునీత మంగ సుశీల ధనమ్మ జయమ్మ సైదమ్మ సంతోష స్వర్ణ పార్వతి జ్యోతి కవిత తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా మంత్రి జోక్యం చేసుకోవాలి: 2వ రోజు జూలకంటి మద్దతు

**నల్లగొండ టౌన్, జనవరి 7(వార్తా వేదిక సూర్య):**
లాటరీ ద్వారా ఎంపికఅయిన డబల్ బెడ్ రూమ్ లబ్దిదారులకు వెంటనే స్వాధీన పరచడానికి జిల్లా మంత్రి జోక్యం చేసుకోవాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం డబల్ బెడ్ రూమ్ ఇండ్ల పోరాట సాధన కమిటీ ఆధ్వర్యంలో పెద్ద గడియారం సెంటర్లో రెండవ రోజు రిలే నిరాహారదీక్ష లకు ముఖ్యఅతిథి గా జూలకంటి రంగారెడ్డి పాల్గొని దీక్షలో కూర్చున్న వాళ్లకు పూలదండలు వేసి దీక్షను ప్రారంభించి మద్దతు తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్రంలో బి ఆర్ ఎస్ ప్రభుత్వం. ఉన్న టైంలో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న డబల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణం చేసి నల్లగొండ పట్టణంలో సుమారు 552. ఇండ్ల నిర్మాణం చేపట్టి ఏడు సంవత్సరాలు గడుస్తున్న లాటరీ ద్వారా ఎంపికైన ఆనాడు ప్రభుత్వం వారికి ఇవ్వకపోవడం చాలా బాధాకరం నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా నల్లగొండ పట్టణంలో ఎంపికైన వారందరి కూడా డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వాలని సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ తరఫున వారు చేస్తున్న రిలే నిరాహార దీక్షలకు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ వారు



చేసే ఆందోళన కార్యక్రమాల్లో మా సంపూర్ణ మద్దతు ఉంటుందని అవసరమైతే కలెక్టర్ తోని, మంత్రులతోని, ముఖ్యమంత్రి తోని మాట్లాడి మీ అందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇచ్చేవరకు పనిచేస్తామని దీక్షలో కూర్చున్న లబ్ధిదారులందరికీ హామీ ఇచ్చారు.. సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు మాజీ కౌన్సిలర్ యం డి సలీమ్ మాట్లాడుతూ.. నల్లగొండ పట్టణ 48 వార్డుల నుండి ఎంపికైన డబల్ బెడ్ రూమ్ లబ్ధిదారులు రెండో రోజు రిలే నిరాహార దీక్షలు చేయడం జరుగుతుంది ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వెంటనే డబల్ బెడ్ రూమ్ ఇవ్వాలని మేం ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. ఎలాంటి రాజకీయాలకు తావు లేకుండా నిస్వార్థంగా లాటరీ ద్వారా ఎంపికైన పేద ప్రజలందరికీ కూడా. ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆవాజ్ సంఘం జిల్లా కార్యదర్శి సయ్యద్ హాశ%శీ%,సిఐటీయు జిల్లా ఉపాధ్యక్షులు దబ్బి కారు మల్లేష్,రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరపల్లి వెంకటేశ్వర్లు, చేనేత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి గంజి మురళీధర్. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కంబాలపల్లి ఆనంద్, మహిళా జిల్లా కన్వీనర్ దండెంపల్లి సరోజ, డి వై ఎఫ్ ఐ జిల్లా అధ్యక్షుడు రవి నాయక్, ఐద్వా జిల్లా ఉపాధ్యక్షులు తుమ్మల పద్మ, సహాయ కార్యదర్శి భూతం అరుణ కుమారి, కునుకుంట్ల ఉమారాణి, సీఐటీయూ పట్టణ నాయకులు అద్దంకి నరసింహ, కోట్ల అశోక్ రెడ్డి, డివైఎఫ్ఐ నాయకులు నరేష్. రైతు సంఘం నాయకుడు ఊట్కూరు మధుసూదన్ రెడ్డి, డబు ల్ బెడ్ రూమ్ పోరాట కమిటీ కన్వీనర్ మాజీ కౌన్సిలర్ అవుట రవీందర్, కో కన్వీనర్ గంజి నాగరాజు,లబ్ధిదారులు, విజయలక్ష్మి, జయమ్మ ,కల్లూరు లక్ష్మీ, సత్తమ్మ, నగీన, వెంకటయ్య, రిజ్వాన్, ఎస్కే లతీఫ్, ప్రభాకర్, గౌసియా బేగం తదితరులు పాల్గొన్నారు.

## ఛాయా సోమేశ్వరాలయంలో అన్న ప్రసాద వితరణ

**నల్లగొండ టౌన్, జనవరి 7(వార్తా వేదిక సూర్య):** పానగల్ లోని ఛాయా సోమేశ్వర స్వామి ఆలయంలో హైదరాబాదుకు చెందిన పాదూరి రామ సుందర్ రెడ్డి జ్ఞాపకార్థం అయ్యప్పదీక్షా స్వాములకు, శివ స్వాములకు, భక్తులకు దేవత వృక్షాల కింద సుమారు 500 మందికి అన్న ప్రసాద వితరణ వనభోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన సతీమణిపాదూరు కరుణ, ఆలయ చైర్మన్ గంట్ల అనంతరెడ్డి, కుటుంబ సభ్యులు రవి కాంత్ రెడ్డి, శశికాంత్ రెడ్డి, స్రవంతి, నాగార్జున రెడ్డి, పాదురి రవీందర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, శ్వేతా రెడ్డి హరీష్ అర్చకులు అజయ్, ఉదయ్, రుద్రసేనా సభ్యులు ధారా వెంకట్, కాసర్ల శేఖర్ రెడ్డి, హరిబాబు, గుండగోని సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.





### ప్రతిపక్షాల విమర్శలను ఎప్పటికప్పుడు ఎండగట్టాలని

## కార్యకర్తలకు దిశానిర్దేశం చేసిన ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

### మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తలతో గ్రామాల సమస్యలపై సమీక్ష సమావేశం.

**దేవరకొండ జనవరి 7, (వార్తా వేదిక సూర్య):**
పిఏ పల్లి మండల పరిధిలోని అంగడిపేట ఎక్స్ రోడ్డు వద్ద మంగళవారం నాడు సాయి మణికంఠ ఫంక్షన్ హాల్ లో కాంగ్రెస్ పార్టీ కుటుంబ శ్రేణులు ఏర్పాటు చేసిన పిఏ పల్లి మండల ముఖ్య కార్యకర్తల సమావేశ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ కాంగ్రెస్ కార్యకర్తలే పార్టీకి పట్టుకొమ్మలు.. అబద్ధపు ప్రచారాలు చేస్తూ పార్టీపై మరియు ప్రభుత్వంపై విమర్శలు గుప్పిస్తున్న ప్రతిపక్ష పార్టీలకు దిమ్మతిరిగే సమాధానం ఇవ్వాలి. అందుకు మీ గ్రామంలో ఉన్న సోషల్ మీడియా కోఆర్డినేటర్లను ప్రోత్సహించండి, పార్టీ బలోపేతానికి కృషి చేయండి.

గత ఎన్నికల్లో మహిళల పాత్ర చాలా కీలకం, ఈ సారి లోకల్ బాడీ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులు గెలుపొందాలంటే మహిళలు కీలక పాత్ర పోషించాలి. గ్రామస్థాయిలో ఉన్న మహిళా నాయకులను ప్రోత్సహించండి, పార్టీ బలోపేతానికి కృషి చేయండి.

కాంగ్రెస్ పార్టీ కోసం మీరు చేస్తున్న త్యాగాలు చూపిస్తున్న



ఆదరణ ఇలాగే కొనసాగించాలని.. నియోజకవర్గంలో గత అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో చూపిన విధంగా విజయడాంక మోగించి, పిఏ పల్లి మండలంలో ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి గెలుపుకై ప్రతి కార్యకర్త సైనికులు వలె నిలబడాలని, ఏ కార్యకర్తకు కష్టం వచ్చిన మీ వెంట మేము ఉంటామని,కొత్త పాత తేడా లేకుండా అందరూ కలిసికట్టుగా పార్టీ కోసం పనిచేయాలని అన్నారు. అదే విధంగా గ్రామ స్థాయిలో ఉన్న కార్యకర్తలకు అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ ఇస్తూ, కాంగ్రెస్ పార్టీ దేవరకొండ నియోజకవర్గంలో నాయకత్వం దిశ నిర్దేశం చేసుకుంటూ ముందుకు సాగాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి



కుక్కల గోవర్ధన్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు ఎల్లయ్య యాదవ్,బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొడియా నాయక్,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సతీష్ రెడ్డి,మాజి ఎంపీపీ ప్రతాప్ రెడ్డి,సీనియర్ నాయకులు కాసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ముచ్చర్ల ఏడుకొండల్,లచ్చి రెడ్డి,తెర సత్యం రెడ్డి,డాక్టర్ పాల్వాయి వెంకట్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి అడేపు సతీష్ మాదిగ,యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కొర్ర రాంసింగ్ నాయక్, నియోజక వర్గ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు కేతావత్ రమేష్ నాయక్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# హెచ్ఎంపివి వైరస్పై అవగాహన సదస్సు

**మిర్యాలగూడ జనవరి 07(వార్త వేదిక సూర్య):**
గత కొద్ది రోజులుగా ప్రపంచాన్ని బయాంధోనలకు గురిచేస్తున్న హెచ్ ఎం పి వి వైరస్ మన దేశంలోకి చేరుకుంది అని తెలియగానే ఈరోజు మిర్యాలగూడ పట్టణంలోని ఎఆర్సి గార్డెన్స్ నందు మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో ఐఎంఏ మిర్యాలగూడ వారితో మరియు ప్రభుత్వ ఉపాధ్యాయులతో కలిసి హెచ్ ఎం పి వి వైరస్ పై అవగాహన సదస్సును ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ పాల్గొన్నారు..

ఈ సందర్భంగా ఎమ్మెల్యే బిఎల్ ఆర్ మాట్లాడుతూ గతంలో కరోనా వైరస్ దేశం అంతా ఒక్కసారిగా ఆగిపోయింది. అలాంటి లక్షణాలతో వ్యాప్తిస్తున్న హెచ్ఎంపివి వైరస్ అంత ప్రమాదకర మైనది కాకపోయినప్పటికీ మెల్లగా మన దేశంలోకి వ్యాప్తి చెందుతుంది. దీనిని మన మిర్యాలగూడ నియోజకవర్గంలోకి వ్యాప్తించ కుండా ముందుగానే కట్టడి చేయాలనే ఉద్దేశంతో ఈ అవగాహన సదస్సును ఏర్పాటు చేయడం జరిగింది. ఈ వైరస్ ముఖ్యంగా చిన్న పిల్లలు మరియు వృద్ధులను త్వరగా ప్రభావితం చేసే అవకాశాలు ఎక్కువ ఉన్నందున పిల్లలకు వ్యాప్తించకుండా ముందస్తు నివారణతో కట్టడి చేసే లక్ష్యంగా ఉపాధ్యాయులతో మొదట ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. పిల్లల్లో ఉన్న అనారోగ్య సమస్యలను




తొందరగా పాఠశాలల్లో, హాస్టల్స్లో ఉండే విద్యార్థులను నిత్యం పర్యవేక్షించే ఉపాధ్యాయు లకు తెలిసే అవకాశం ఉంటుంది.

అలాగే ఒకే దగ్గర ఎక్కువ మంది పిల్లలు ఉండే ప్రదేశాలు కూడా పాఠశాలలే కావున వైరస్ వ్యాప్తి కూడా అధికంగా జరిగే అవకాశం ఉంటుంది కాబట్టే ఈరోజు ఉపాధ్యాయులతో ఈ సదస్సు ఏర్పాటు చేసాము అని అన్నారు ఈ వైరస్ పై ప్రజల్లో ఉన్న అపోహలను పోగొడుతూ, వారు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించే బాధ్యత ప్రతిఒక్కరూ తీసుకోవాలని




అన్నారు. వ్యాధిని నయం చేయడం కంటే నివారణ మేలు కాబట్టి మనం ఆ దిశగా సమిష్టి కృషి చేయాలి అన్నారు,

పిల్లలలో హెచ్ ఎం పి వి ఎక్కువగా ఉంటుంది కాబట్టి తల్లిదండ్రులు ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలి. ఏవైనా లక్షణాలు ఉంటే పిల్లలను పాఠశాలకు పంపకూడదు అని సూచించారు ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యులు, అధికారులు, ఐఎంఏ మిర్యాలగూడ, ఎం ఇ ఓ లు, ఉపాధ్యాయులు మరియు బి ఎల్ ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY







## చిరు వ్యాపారులను ఆదుకోవాలని మున్సిపల్ కమిషనర్‌కు బిజెపి వినతి

**చౌటుప్పల్, జనవరి 7 (వార్త వేదిక సూర్య):**
చౌటుప్పల్ పట్టణంలో ఫ్లై ఓవర్ బ్రిడ్జి నిర్మాణం సందర్భంగా ఉపాధిని కోల్పోతున్న చిరు వ్యాపారులకు మరోచోట స్థలం చూపించి ఆదుకోవాలని కోరుతూ బిజెపి మున్సిపల్ కమిటీ అధ్యక్షుడు కంచర్ల గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం చిరు వ్యాపారులతో కలిసి బిజెపి నాయకులు మున్సిపల్ కమిషనర్ కోమటిరెడ్డి నరసింహారెడ్డి కి వినతిపత్రం అందజేశారు. సర్వీస్ రోడ్ లో నిర్మిస్తున్న డ్రైనేజీ పనులను నాణ్యతగా పూర్తి చేయాలని, నిలిచిపోయిన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణం పనులను వెంటనే చేపట్టి పూర్తి చేయాలని, వ్యాపారులు తమ వ్యాపారం చేసుకునేందుకు స్థలాన్ని చూపించాలని రమేష్ సార్ కు అందజేసిన వ్యక్తి పత్రంలో బిజెపి నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో మునుగోడు అసెంబ్లీ కన్వీనర్ దూడల బిక్షం గౌడ్, పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యక్షుడు రమణగోని శంకర్, బిజెపి మున్సిపల్ ఫ్లోర్ లీడర్ పోలోజు శ్రీధర్ బాబు, నాయకులు గుజ్జుల సురేందర్ రెడ్డి, ఆలే చిరంజీవి, ముత్యాల భూపాల్ రెడ్డి, భత్తుల జంగయ్య, ఊడుగు యాదయ్య, చినుకని మల్లేశం, దిండు భాస్కర్, పోలోజు భాస్కరాచారి, గోషిక పురుషోత్తం, కాసుల వెంకటేశం, కట్ట కృష్ణ, కడారి ఐలయ్య, చీకూరి వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

## దివిస్ సహకారంతో సీసీ రోడ్లకు శంకుస్థాపన

**చౌటుప్పల్, జనవరి 7 (వార్త వేదిక సూర్య):**
చౌటుప్పల్ మండలంలోని స్వాములవారి లింగోటం గ్రామంలో స్థానిక డివిస్ లేబరేటరీస్ పరిశ్రమ యాజమాన్యం సహకారంతో చేపట్టిన సిసి రోడ్ల నిర్మాణం పనులకు మంగళవారం గ్రామ ప్రత్యేక అధికారి ఆర్ డబ్ల్యూఎస్ ఏఈ విశాల్ రెడ్డి దివీస్ పరిశ్రమ జనరల్ మేనేజర్ పెండ్యాల సుధాకర్




తో కలిసి శంకుస్థాపన చేశారు. దివీస్ సహకారంతో నిర్మించిన ఆర్వో వాటర్ ప్లాంట్ ను గ్రామపంచాయతీ కార్యదర్శి బి జ్యోతి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏ ఈ విశాల్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి కోసం, ప్రజా సమస్యల పరిష్కారం కోసం దివిస్ పరిశ్రమ యాజమాన్యం ఎంతో కృషి చేస్తుందన్నారు. దివిస్ జనరల్ మేనేజర్ సుధాకర్ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కోసం తమ పరిశ్రమ యాజమాన్యం పూర్తి సహకారం అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ ఉప్పు భద్రయ్య, దివిస్ అధికారులు బి కిషోర్ కుమార్, బి గోపి, వి వంశీ తో పాటు పలువురు మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## జెన్కోలో ఏఈ ఉద్యోగం సాధించిన బొడ్డుపల్లి చంద్రశేఖర్



**దేవరకొండ జనవరి 7(వార్తా వేదిక సూర్య):** దేవరకొండ నియోజకవర్గం కొండమల్లేపల్లి మండల పరిధిలోని కొలుముంతలపహాడ్ గ్రామానికి చెందిన బొడ్డుపల్లి చంద్రశేఖర్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జెన్కో ఉద్యోగాలలో ఏఈగా నియమితులయ్యారు. బొడ్డుపల్లి యాదయ్య యాదమ్మ దంపతుల రెండవ కుమారుడు బొడ్డుపల్లి శేఖర్ ప్రాథమిక విద్యను ఆదర్శ పాఠశాలలో, 8 నుండి 10 నాగార్జున పాఠశాలలో, ఇంటర్ సర్వేల్లో, డిగ్రీ నిజాం కాలేజీలో, పీజీ ఆర్గానిక్ కెమిస్ట్రీ సైఫాబాద్ లో పూర్తి చేశారు. ఇటీవల జెన్కో ఏఈగా సెలెక్ట్ అయి తాజాగా సోమవారం యాదాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రం లో జెన్కో ఏఈగా నియమితులయ్యారు. బొడ్డుపల్లి చంద్రశేఖర్ ది వ్యవసాయ మీద ఆధారపడే కుటుంబం .అతి చిన్న వయసులో ఉద్యోగం సాధించి పలువురి మన్ననలు పొందిన బొడ్డుపల్లి చంద్రశేఖర్ ను కుటుంబ సభ్యులు, బంధువులు, గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు, నాయకులు ఆయనను అభినందించారు.

## క్యాలెండర్ ఆవిష్కరణ



**నల్లగొండ టౌన్,(వార్తా వేదిక సూర్య):**
సెంటినరీ తెలుగు సెల్ఫ్ సపోర్టింగ్ బాప్టిస్ట్ చర్చ్, వైఎంసిఏ నూతన సంవత్సర క్యాలెండర్ ను మంత్రి క్యాంప్ కార్యాలయంలో మంగళ వారం మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస రెడ్డి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్మల మోహన్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నూతన సంవత్సరాన్ని ప్రణాళిక బద్ధంగా కార్యక్రమాలు నిర్వహిస్తూ, ప్రజలకు సేవలు చేయాలని, తమ ప్రభుత్వం ఎల్లప్పుడు సేవా కార్యక్రమాలకు, అభివృద్ధి పనులకు సహకరిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో చర్చి సంఘ అధ్యక్షుడు టిఎస్ క్రిస్టఫర్, ఆల్ ఇండియా క్రిస్టియన్ కౌన్సిల్ పొలిటికల్ సెక్రటరీ పసల శౌరయ్య, వైఎంసిఏ రాష్ట్ర అధ్యక్షుడు టీఎస్ విలియమ్స్, పి యేలీషా, ఆశయ్య, రెవరెండ్ పాస్టర్ ప్రవీణ్ కుమార్, అనంద్ ప్రసాద్,నతనీయెల్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనది : మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు



**చౌటుప్పల్, జనవరి 7 (వార్త వేదిక సూర్య):**
ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని, విద్యార్థుల అభివృద్ధికి ఉపాధ్యాయులు ఎంతో దోహదం చేస్తారని, ఎంత గొప్ప నాయకుడైనా ఒక ఉపాధ్యాయునికి శిష్యుడేనని చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు అన్నారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇంగ్లీష్ ఉపాధ్యాయు రాలుగా పనిచేస్తున్న గీతాంజలి పదవీ విరమణ పొందిన సందర్భంగా మంగళవారం పాఠశాల ఆవరణలో ఆత్మీయ సన్మాన సభ నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన మున్సిపల్ చైర్మన్ రాజు మాట్లాడుతూ గీతాంజలి సేవలను ప్రశంసిం చారు. మండల విద్యాధికారి గురువారావు మాట్లాడుతూ గీతాంజలి ఆంగ్ల ఉపాధ్యాయురాలుగా చౌటుప్పల్ పాఠశాల విద్యార్థులకు ఆంగ్ల భాషలో చక్కటి తర్ఫీదు ఇచ్చారని కొనియాడారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే.శివ కుమార్ మాట్లాడుతూ ఉపాధ్యాయురాలిగా 41 సంవత్సరాలు సర్వీస్ పూర్తి చేసుకున్న గీతాంజలి వృత్తి నిబద్ధతతో ఎంతోమంది విద్యార్థులకు సేవలందించారని అభినందిం చారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు శ్రీ గిరిధర్ బాబు, శ్రీ నరసయ్య, గీతాంజలి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, ఆమెతో కలిసి పనిచేసిన సహోపాధ్యాయులు కార్యక్రమంలో పాల్గొని ఆమెను సన్మానించారు.

## 18 సంవత్సరాలు నిండిన తర్వాతే వాహనాలు నడపాలి

**- వెహికల్ ఇన్స్పెక్టర్ ఆనంద్ శ్యాంప్రసాద్**





**చౌటుప్పల్, జనవరి 7 (వార్త వేదిక సూర్య):**
ప్రతి ఒక్కరూ 18 సంవత్సరాలు నిండిన తర్వాతనే వాహనాలను నడపాలని యాదాద్రి భువనగిరి మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఆనంద్ శ్యాంప్రసాద్ తెలిపారు.

రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా విద్యార్థులను రోడ్డు భద్రతలో భాగస్వాములను చేయడం వల్ల సమాజంలో ప్రత్యేకంగా తల్లిదండ్రులు వారి చుట్టుప్రక్కల వారిని రోడ్డు భద్రతలో అవగాహన కల్పిస్తారని సదుద్దేశంతో చౌటుప్పల్ పట్టణంలోని త్రినిటీ విద్యాసంస్థల విద్యార్థులకు మంగళవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో వెహికల్ ఇన్స్పెక్టర్ ఆనంద్ శ్యాంప్రసాద్ ముఖ్య కొత్తగా పాల్గొని మాట్లాడుతూ విద్యార్థినీ, విద్యార్థులు 18 సంవత్సరాలు నిండిన తర్వాతనే ద్విచక్ర వాహనాలను నడపాలని అన్నారు. ద్విచక్ర వాహనంపై ప్రయాణించే ఇద్దరూ శిరస్త్రానము (హెల్మెంట్) ధరించడం ఉత్తమమని లేని ఎడల దేశంలో జరుగుతున్న వేలాది మరణాలకు చిరస్త్రానము లేకపోవడమే కారణమని, కారులో ప్రయాణిస్తున్నామని సీటు బెల్టు ప్రాముఖ్యత ఏమిటని అడిగిన విద్యార్థులకు వివరణ ఇస్తూ వేగాన్ని నియంత్రించడానికి అకస్మాత్తుగా బ్రేక్ వేయడం వలన సీటు బెల్టు ధరించక పోవడం వలన ముందుకు జరిగి వాహనంపై నియంత్రణ కోల్పోతామని, దీనివలన ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, వాహనాలు నడిపేటప్పుడు జరిగే ప్రమాదాల కంటే పాదచారుల నిర్లక్ష్యం వలన కూడా ప్రమాదాలు జరుగు తున్నాయన్నారు.

పాదచారులందరూ వారికి నిర్దేశించిన మార్గంలోనే రోడ్డు దాటాలని ఈ మాసోత్సవాలలో ప్రజలందరికీ రహదారుల నిబంధనలపై అవగాహన కల్పించడమే ఈ సదస్సు యొక్క ఉద్దేశం అని తెలిపారు. చౌటుప్పల్ ప్రథమ పౌరుడు వెన్ రెడ్డి రాజు సదస్సును ఉద్దేశించి మాట్లాడుతూ త్రినిటీ విద్యాసంస్థలు 8వ, 9వ తరగతి నుంచి రహదారుల నిబంధనలపై అవగాహన కల్పించడం సంతోషకరమని, ఈ విధంగా పట్టణంలోని అన్ని పాఠశాలలో నిర్వహిస్తే బాగుంటుందన్నారు. ఈ అవగాహన వలన ప్రజలందరూ ప్రమాదాలు జరగకుండా ఉంటారని అన్నారు. త్రినిటీ విద్యాసంస్థల చైర్మన్ కేవీబీ కృష్ణారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ సిఐ మన్మధ కుమార్, ట్రాఫిక్ ఎస్ఐలు, కానిస్టేబుల్స్, త్రినిటీ ఉపాధ్యాయుని, ఉపాధ్యా యులు, ట్రినిటీ విద్యాసంస్థల డైరెక్టర్ అండ్ ప్రిన్సిపల్ డాక్టర్ ఉజ్జని మంజుల, మండల గాంధీ గ్లోబల్ అధ్యక్షురాలు వెన్ రెడ్డి సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తలకు అండగా బీఆర్ఎస్ పార్టీ

**దేవరకొండ జనవరి 7 (వార్త వేదిక సూర్య):**
కార్యకర్తలకు అండగా బీఆర్ఎస్ పార్టీ ఉంటుందని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ భరోసా ఇచ్చారు. కొండమల్లెపల్లి మండలం చిన్నఅడిశర్లపల్లికి చెందిన భూషరాజు సురేష్ బీఆర్ఎస్ పార్టీలో క్రియాశీలక సభ్యత్వాన్ని పొందారు. భూషరాజు సురేష్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు.

భూషరాజు సురేష్ బీఆర్ఎస్‌లో సభ్యత్వాన్ని పొందిన సురేష్ కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ బాసటగా నిలిచింది. మంగళవారం బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పార్టీ రాష్ట్ర కార్యాలయం నుంచి అందిన రూ.2 లక్షల బీమా చెక్కును నామినీ సునీతకు మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ ధైర్యపురి తండాలో ఇంటి వద్దకు వెళ్లి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యమ పార్టీ నుంచి ప్రస్థానం ప్రారంభించి రాజకీయ పార్టీగా మారిన బీఆర్ఎస్ పార్టీ తమ కార్యకర్తలందరికీ అండగా నిలుస్తుందని వారు భరోసా ఇచ్చారు. కేసీఆర్ సారథ్యంలో తెలంగాణ రాష్టం అభివృద్ధి పథంలో పయనించిందని అన్నారు.

బీఆర్ఎస్ పార్టీలో రూ.100 చెల్లించి క్రియాశీలక సభ్యత్వం పొందిన కార్యకర్తలెవరైనా ప్రమాదవశాత్తు మృతి చెందినట్లైతే నామినికీ రూ.2 లక్షల బీమా చెక్కును బీఆర్ఎస్ పార్టీ అందజేస్తున్నద న్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కేసాని లింగా రెడ్డి, రావుల వెంకటేశ్వర్లు, వస్కుల కృష్ణయ్య, భూషరాజు సైదులు, వాడిత్య బాలు, గుండాల రాజేష్, తదితరులు పాల్గొన్నారు.



పార్టీలో సభ్యత్వం పొంది మృతి చెందిన కార్యకర్త కుటుంబానికి రూ.2 లక్షల ఇన్సూరెన్స్ చెక్కును అందించిన బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్

## విధుల్లోకి సమగ్ర శిక్షా ఉద్యోగులు..

**నల్లగొండ టౌన్, జనవరి 7(వార్తా వేదిక సూర్య):**
తెలంగాణ సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం నల్గొండ తరుపున సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సమ్మె తాత్కాలికంగా వాయిదా వేస్తున్నట్టు గౌరవ కలక్టరేట్ కార్యాలయంలో ఏఓ కి మరియు జిల్లా విద్యా శాఖ అధికారి కి సమాచారం అందించి విధుల్లో చేరుతున్నామని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లాలోని అన్ని విభాగాల ఉద్యోగులకు మరియు పత్రికా ఎలక్ట్రానిక్ మీడియా విలేకరులకు, పోలీస్ శాఖ,అన్ని రకాల ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల నాయకులకు, ప్రజాసంఘాల నాయకులకు గత నెల 10వ తేదీ నుండి ఈ నెల 06 వరకు 28 రోజులు కొనసాగిన నిరవధిక సమ్మెకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియ జేస్తున్నాం. తేదీ. 06.01.2025 గౌరవ ప్లానింగ్ బోర్డ్ కమిషన్ చైర్మన్ చిన్నా రెడ్డి గారు మరియు గౌరవ ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం ఆధ్వర్యంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కతో తెలంగాణ సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం చర్చలు జరిపింది. పే స్కెల్ అమలు గురించి కేబినెట్ సబ్ కమిటీ లో అతి తొందరలోనే నిర్ణయం తీసుకుంటుంది అని హామీ ఇచ్చారు. ఆర్థికేతర అంశాలు వెంటనే విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ మరియు స్టేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ తెలంగాణ గారికి పంపించి ఆమోదయోగ్యం అయ్యేలా చేస్తాం అని తెలిపారు. కావున టిఎస్ఎస్ యుఎస్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ప్రభుత్వంపై దృఢమైన విశ్వాసంతో ఈ నిరవధిక సమ్మెను తాత్కాలికంగా వాయిదా వేస్తూ, విరమిస్తున్నామని తెలిపారు. మీరు ఇచ్చిన స్ఫూర్తితో రానున్న రోజుల్లో మా యొక్క డిమాండ్ల సాధనలో ముందుకు నడుస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం నల్గొండ అధ్యక్ష కార్యదర్శులు మోలుగూరి కృష్ణ, బొమ్మగానీ రాజు కొండ చంద్రశేఖర్,కంచర్ల మహేందర్ క్రాంతి కుమార్, ఎం నీలాంబరి, గుమ్మల మంజులారెడ్డి, స్వప్న,సుజాత, రాజేశ్వరి, యాట వెంకట్, బొజ్జ అంజయ్య, చిలకమర్రి నాగభూషణాచారి, బంటు వెంకటేశ్వర్లు, వేముల నాగయ్య , మాదగోని ధనలక్ష్మి, కారింగు జానయ్య, ఇటుకాల రమేష్, భూస రాజు వెంకట్,చందపాక నాగరాజు, మొయిజ్ ఖాన్, భిక్షం, భిక్షమా చారి,పాల్గొన్నారు.



## బీజేపీ రాష్ట్ర కార్యాలయంపై కాంగ్రెస్ గుండాల దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

**యువమోర్చజిల్లా కార్యదర్శి భూతరాజు భరత్ కుమార్**

**దేవరకొండ జనవరి 7 న్యూస్ (వార్త వేదిక సూర్య):**
శాంతి భద్రతలు పరిరక్షించే విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏనాడో విఫలం అయ్యింది. యువ మోర్చా జిల్లా కార్యదర్శి భూతరాజు భరత్ కుమార్ ఉన్నారు మంగళవారం రోజు బీజేపీ కార్యాలయంపై జరిగిన దాడితో విఫలమైన విషయాన్ని చాలా స్పష్టంగా ప్రత్యక్షంగా చూస్తున్నాము..హోం మినిస్ట్రీ ని చేతిలో ఉంచుకుని బీజేపీ కార్యకర్తలపై.కాంగ్రెస్ పార్టీ పార్టీ గుండాలు కర్రలతో దాడికి పాల్పడుతుంటే ఆనందంగా తిల కిస్తున్న ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఇంతవరకు స్పందించక పోవడం చాలా చాలా బాధాకరం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ధర్నా పేరు మీద బిజెపి కార్యాలయంపై దాడి చేయడం జరిగింది. వెంటనే దాడికి పాల్పడిన కాంగ్రెస్ నాయకులకు అరెస్టు చేయాలి. ఎవరైనా ప్రశ్నిస్తే మాట్లాడితే దాడులు చేయడం అలవాటుగా మారింది .కాంగ్రెస్ పార్టీకి దాడికి ప్రతి దాడి తప్పదని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం మీద దాడి చేస్తామని యువమోర్చా ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యా లయం ముట్టడిస్తాము అని ప్రభుత్వానికి హెచ్చరిస్తున్నాను మరియు దాడి చేసిన నాయకులకు వెంటనే అరెస్టు చేయాలి. హత్యాయత్నం కేసులు పెట్టాలని ఆయన డిమాండ్ చేశారు.



## పార్వతీ మాతగా కాజల్ అగర్వాల్

డైనమిక్ హీరో విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్ట్ 'కన్నప్ప' నుంచి వస్తున్న అప్డేట్లు అందరిలోనూ ఆసక్తిని పెంచేస్తున్నాయి. ఇక ప్రతీ సోమవారం ఒక అప్డేట్ ఇస్తూ 'కన్నప్ప'ని జనాల్లోకి మరింత తీసుకువెళ్తున్నారు. ఈ క్రమంలో పార్వతీ మాతగా నటించిన కాజల్ అగర్వాల్ లుక్‌ను రీసెంట్‌గా కన్నప్ప టీం రివీల్ చేసింది. ఇప్పటికే ఈ సినిమాలోని విభిన్న పాత్రలను పోషించిన దిగ్గజ నటీనటుల పోస్టర్‌లను రిలీజ్ చేస్తూ సినిమాపై క్యూరియాసిటీ పెంచేసిన సంగతి తెలిసిందే. ఇప్పటికే ఈ చిత్రం నుంచి మోహన్ బాబు, మోహన్ లాల్, మధుబాల, శరత్ కుమార్, దేవరాజ్, హీరోయిన్ ప్రీతి ముకుందన్ పాత్రలకు సంబంధించిన లుక్‌ను రివీల్ చేశారు. తాజాగా కాజల్ అగర్వాల్ కారెక్టర్‌ను రివీల్ చేశారు. పార్వతీ దేవీగా కాజల్ అగర్వాల్ కన్నప్ప చిత్రంలో ఆడియెన్స్‌ను మెప్పించనున్నారు. ముల్లోకాలు ఏలే తల్లి.. భక్తుల్ని ఆదుకునే త్రిశక్తి.. శ్రీకాళ హస్తిలో వెలసిని శ్రీ జ్ఞాన ప్రసూనాంబిక అంటూ పార్వతీ మాతను విశ్లేషిస్తూ కాజల్ అగర్వాల్ లుక్‌ను రివీల్ చేశారు. ఈ లుక్‌ను చూస్తుంటే కాజల్ కెరీర్ బెస్ట్ కారెక్టర్ కాబోతోందని అనిపిస్తోంది. దైవత్యం ఉట్టి పడేలా ఈ లుక్ కనిపిస్తోంది.

## భారతీయ సినీ చరిత్రలో రికార్డులను తిరగరాసిన పుష్ప-2



ఇండియన్ బాక్సాఫీస్‌పై పుష్పరాజ్ రూల్.. రూ.1831 కోట్ల వసూళ్లతో ఇండియన్ సినీ చరిత్రలో సరికొత్త రికార్డు! డిసెంబరు 4న ప్రీమియర్స్ షోస్‌తో ఇండియన్ బాక్సాఫీస్‌పై మొదలైన 'పుష్ప-2' ది రూల్ వసూళ్ల రికార్డుల పరంపర సరికొత్త అధ్యాయాన్ని సృష్టించింది. కేవలం 32 రోజుల్లోనే భారతీయసినీ చరిత్రలో ఇండియాలో అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రంగా కొత్త రికార్డును క్రియేట్‌చేసింది. కేవలం 32 రోజుల్లోనే రూ. 1831 కోట్ల రూపాయాలు వసూలు చేసి పుష్ప ది రూల్ భారతీయ సినీ చరిత్రలో తన పేరు మీద తిరగరాసుకుంది. రూ. 1810 కోట్ల రూపాయాలు వసూలు చేసిన బాహుబలి-2 వసూళ్లను క్రాస్ చేసి పుష్ప-2 కొత్త రికార్డును క్రియేట్ చేసింది. ఐకాన్‌స్టార్ అల్లు అర్జున్, బ్రిలియంట్ దర్శకుడు సుకుమార్‌ల కలయికలో రూపొందిన పుష్ప-2 ది రూల్..ఈ సన్సేషన్ కాంబినేషన్‌లో అత్యున్నత నిర్మాణ సంస్థ మైత్రీ మూవీమేకర్స్ సుకుమార్ రైటింగ్ సంస్థతో కలిసి ఈ ఇండియన్ బిగ్గెస్ట్ బ్లాక్‌బస్టర్ సినిమాను నిర్మించింది.

విడుదలకు ముందే ప్రీరిలీజ్ బిజినెస్‌లో ఇండియాలో సరికొత్త రికార్డును నెలకొల్పిన ఈ చిత్రం సినిమా విడుదల రోజు ప్రీమియర్‌స్ నుంచే సన్సేషనల్ బ్లాకబస్టర్ అందుకుంది. అల్లు అర్జున్ నట విశ్వరూపంకు, సుకుమార్ వరల్డ్ క్లాస్ టేకింగ్.. ప్రపంచ సినీ ప్రేమికులు ఫీదా అయిపోయారు. ముఖ్యంగా ఇండియాలో ఈ చిత్రం సృష్టించిన రికార్డుల పరంపరకు ఆకాశమే హద్దుగా ఉంది. సినిమా తొలి రోజు నుంచే 32 రోజు వరకు వసూళ్లలో వరుసగా ఇండియా ఆల్‌టైమ్ రికార్డులు సృష్టించిన తాజాగా ఈ చిత్రం కేవలం 32 రోజుల్లో 1831 కోట్లు వసూలు చేసి ఇండియా చరిత్రలో ఆల్‌టైమ్ రికార్డు సృష్ఠించింది.

## 'ఐడెంటిటీ' కేవలం 4 రోజుల్లో కోట్లు వసూలు



2024 సంవత్సరం మలయాళ సినిమాకి ఒక మైలురాయిగా నిలిచింది, అనేక సినిమాలు బాక్సాఫీస్ వద్ద 50 కోట్లు మరియు 100 కోట్ల మార్కులను దాటాయి. మంజుమ్మల్ బాయ్స్, ఏఆర్ఎం, ఆవేశం, కిష్కింద కాండమ్, గురువాయూర్ అంబలనాడాయిల్, వాజా, ఆడు జీవితం, అన్వేషిప్పిన్ కందెతుమ్, ఓస్లర్, భ్రమయుగం, వజ్హంగళ్ శేషం, ప్రేమలు మరియు అనేక ఇతర సినిమాలు బాక్సాఫీస్ వద్ద గణనీయమైన ప్రభావం చూపాయి. "మార్కో" విడుదలతో బాక్సాఫీస్ హంగామా తారాస్థాయికి చేరుకుంది. మంజుమ్మెల్ బాయ్స్, ఏఆర్ఎం, ఆవేశం మరియు ప్రేమలు వంటి సినిమాలు ఇతర రాష్ట్రాలలో మలయాళ సినిమాకి కొత్త మార్గాలను తెరిచాయి.

"మార్కో" అద్భుతమైన విజయాన్ని అందించడానికి మార్గం సుగమం చేశాయి. 2025 ఎలా ఉంటుందో ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తుండగా, "ఐడెంటిటీ" థియేటర్లలోకి వచ్చింది మరియు కేవలం నాలుగు రోజుల్లోనే ప్రపంచ వ్యాప్తంగా 23.20 కోట్ల భారీ వసూళ్లను అందించింది. ఈ చిత్రం దాని తమిళ వెర్షన్‌లో కూడా హిట్ స్టేటస్‌ను సాధించింది. 2025 బాక్స్ ఆఫీస్ లైనప్‌లో తన స్థానాన్ని మరింత సుస్థిరం చేసుకుంది. "ఐడెంటిటీ" అనేది రాబోయే సంవత్సరానికి థియేటర్లు సిద్ధంగా ఉన్నాయని స్పష్టమైన సూచికగా పనిచేస్తుంది.





## మద్దెలమ్మ తల్లి ఆలయాన్ని సందర్శించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

**దేవరకొండ, జనవరి 7 (వార్త వేదిక సూర్య):** దేవరకొండ పట్టణ పరిధిలోని మద్దెలమ్మ తల్లి ఆలయానికి సందర్శించి, అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి,అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేని శాలువాతో సత్కరించారు.

మద్దేలమ్మ తల్లి ఆశీస్సులు ఎల్లప్పుడూ దేవరకొండ నియోజక వర్గ ప్రాంత ప్రజలపై ఉండాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో దేవరకొండ మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవ రెడ్డి, నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, దేవరకొండ మాజీ జడ్పీటీసీ మారుపాకుల అరుణ సురేష్ గౌడ్, మాజీ ఎంపీపీలు జాని యాదవ్, గోవింద్ యాదవ్,పట్టణ మాజీ సర్పంచ్ పున్న వేంకటేశ్వర్లు, PACs చైర్మన్ కొండ్ర శ్రీశైలం యాదవ్,యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కొర్ర రాంసింగ్ నాయక్,నియోజక వర్గ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ, కౌన్సిలర్ భూదేవి సైదులు,యువ నాయకులు సుభాష్ నాయక్, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## దోసపాటి జోజాఫ్ క్రిష్టఫర్ కుటుంబ సభ్యులను పరామర్శించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

**దేవరకొండ, జనవరి 7(వార్తా వేదిక సూర్య):** దోసపాటి జోజాఫ్ కృష్టఫర్ మృతి చెందిన విషయం తెలుసుకొని మంగళవారం దేవరకొండ పట్టణ పరిధిలోని మిషన్ కాంపౌండ్ ప్రక్కన దోసపాటి జోజాఫ్ క్రిష్ట ఫర్ స్వగృహంలో దోసపాటి జోజాఫ్ క్రిష్టఫర్ భౌతిక కాయాన్ని నివాళులర్పించి, వారి కుటుంబసభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతి తెలిపి, వారి ఆత్మశాంతి చేకూర్చాలని భగవంతుని ప్రార్ధించిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ వారితో పాటు శీజర్ పాల్,బెంజమెన్ రాజు,పాస్టర్ వేణు,ఎంపిడిఓ డానియల్, క్రిస్టియన్ నాయకులు ఐజాక్, జాన్, అమర్,యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కొర్ర రాంసింగ్ నాయక్,నియోజక వర్గ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ, లచ్చిరాం నాయక్, యువ నాయకులు సుభాష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## దోసపాటి జోజాఫ్ క్రిష్టఫర్ మృతి బాధాకరం

**-నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్**

**దేవరకొండ జనవరి 7 (వార్త వేదిక సూర్య):** దేవరకొండ పట్టణంలోని 11వ వార్డుకు చెందిన దోసపాటి జోజాఫ్ కృష్టఫర్ మృతి బాధాకరం అని నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. దేవరకొండ పట్టణ పరిధిలోని 11వ వార్డులో దోసపాటి జోజాఫ్ క్రిష్ట ఫర్ గారి మృత దేహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు పరామర్శిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయన కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఆయన ఆత్మ శాంతి చేకూర్చాలని భగవంతుని ప్రార్థించారు. ఆయన వెంట రమావత్ తులిసిరామ్, జాన్సన్,తదితరులు పాల్గొన్నారు.



## స్పోర్ట్స్ | SPORTS

## షమీ ఉంటే లెక్క వేరే ఉండేది

**షమీని ఆసీస్ టూర్ కు తీసుకొస్తే బాగుండేది**

**బీసీసీఐపై మాజీ కోచ్ రవి శాస్త్రి ఆగ్రహం**



ప్లేయర్ల ఫిట్ నెస్ పై బీసీసీఐ వ్యవహార ధోరణిని మాజీ కోచ్ రవి శాస్త్రి కడిగిపారేశాడు. ముఖ్యంగా స్టార్ పేసర్ మహ్మద్ షమీ.. గాయం కారణంగా సుదీర్ఘంగా క్రికెట్ కు దూరంగా ఉండటం ఏంటని ప్రశ్నించాడు. బెంగళూరులోని జాతీయ క్రికెట్ అకాడమీలో ఇన్నాళ్లుగా షమీతో ఏం చేస్తున్నారని అడిగాడు. నిజానికి బోర్డర్- గావస్కర్ ట్రోఫీ (బీజీటీ)లో స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రాకు తోడుగా షమీ ఉంటే కథ వేరేగా ఉండేదని చాలామంది అభిప్రాయ పడ్డారు. సిరీస్ సగం ముగిసిన తర్వాత షమీని పిలిపించాలని కూడా డిమాండ్లు వెల్లువెత్తాయి. అయితే బీసీసీఐ ధోరణితో ఆటగాళ్ల పునరావాసంపై ప్రశ్నలు రేకెత్తుతున్నాయని శాస్త్రి విమర్శించాడు. ఆటగాళ్ల గాయాల అప్డేట్ పై ఇంత గోప్యం ఎందుకని, ఎప్పటికప్పుడు అప్డేట్ ఇవ్వాలని సూచించాడు. నిజానికి 2023 ప్రపంచ కప్ వన్డే ఫైనల్ తర్వాత చీలమండ గాయంతో షమీ జట్టుకు దూరమయ్యాడు. ఆ తర్వాత ఏడాది తనకు శస్త్ర చికిత్స కూడా జరిగింది. అప్పటి నుంచి షమీ కోలుకుంటూనే ఉన్నాడు. జాతీయ క్రికెట్ అకాడమీలో పునరావాసం పొందుతున్నాడు. అయితే రిహాబిలిటేషన్ ను జట్టుతో పాటే కొనసాగించి ఉంటే బాగుండేదని శాస్త్రి అభిప్రాయ పడ్డాడు. అతడిని టీమిండియాతో పాటు ఆసీస్ టూర్ కు తీసుకొచ్చి, ఎప్పటికప్పుడు మోనిటర్ చేస్తే మంచి ఫలితాలు ఉండేవని వ్యాఖ్యానించాడు. అంతర్జాతీయ ఫిజియోలతో కలిసి ఈ విషయంలో ఇంకాస్త మెరుగ్గా వర్కౌట్ చేసి ఉంటే బాగుండేదని పేర్కొన్నాడు. షమీ లేని లోటు బీజీటీలో స్పష్టంగా కనిపించిందని వ్యాఖ్యానించాడు. బుమ్రాకు తోడుగా అతనుంటే ఫలితాలు వేరేగా వచ్చేవని పేర్కొన్నాడు.

ఇక షమీ లేని లోటుతో బౌలింగ్ భారం బుమ్రా, సిరాజ్ లపైనే పడింది. ఇద్దరు సిరీస్ లో చెరో 150కిపైగా ఓవర్లు బౌలింగ్ చేశారు. ఇక ఆసీస్ మాజీ కెప్టెన్ రికీ పాంటింగ్ అయితే ఒక అడుగు ముందుకేసి నాలుగో టెస్టు నుంచి షమీని ఆడిస్తే బాగుండేదని వ్యాఖ్యానించాడు. అప్పటికే జట్టులో బుమ్రా, సిరాజ్ ఉన్నారని వారికి తోడుగా షమీ ఆడేవాడని, రోజుకు కొన్ని ఓవర్లు చొప్పున అతడితో బౌలింగ్ వేస్తే బాగుండేదని, నితీశ్ రెడ్డి రూపంలో బ్యాకప్ పేసర్ కూడా అందుబాటులో ఉన్నాడని గుర్తు చేశాడు. ఈ సిరీస్ లో సిరాజ్ ఎంతో కష్టపడినప్పటికీ, అతనికి లక్కు కలిసి రాలేదని పేర్కొన్నాడు. అదే షమీ కూడా తోడుంటే టీమిండియాకు చాలా హెల్ప్ అయ్యుండేదని, బుమ్రా కూడా మధ్యలో గాయాల బారిన పడకుండా షమీ సలహాలు ఇచ్చేవాడని వ్యాఖ్యానించాడు. ఏదేమైనా టీమ్ మేనేజ్మెంట్ తప్పుడు ప్రణాళికలకు మూల్యం చెల్లించుకుంది. ఐదు టెస్టుల సిరీస్ ను 1-3తో చేజార్చుకుంది. దీంతో ప్రపంచ టెస్టు చాంపియన్ షిప్ ఫైనల్ రేసు నుంచి నిష్క్రమించింది.

## ఛాంపియన్స్ ట్రోఫీకి సిద్ధమైన శ్రేయాస్ అయ్యర్



వచ్చే నెల నుంచి ఛాంపియన్స్ ట్రోఫీ సందడి మొదలు కానుంది. టోర్నమెంట్ ఫిబ్రవరి 19 నుంచి ప్రారంభమవుతుంది. దీని కోసం జట్లను ప్రకటించడానికి చివరి తేదీ జనవరి 12గా ఐసీసీ నిర్ణయించింది. ఈ ఐసీసీ టోర్నీకి భారత జట్టును కూడా త్వరలో ప్రకటించనున్నారు. కానీ, దేశవాళీ టోర్నీల్లో నిరంతరం రాణిస్తున్న ఆ ఆటగాడికి అందులో అవకాశం దక్కుతుందా అనేది పెద్ద ప్రశ్నగా మారింది. అతను ఇప్పటి వరకు 5 టోర్నమెంట్లలో 1341 పరుగులు చేశాడు. అవును, ఇంతకుముందు గాయాలు, పేలవమైన ఫామ్‌తో ఆకట్టుకుంటోన్న శ్రేయాస్ అయ్యర్ గురించి మాట్లాడుతున్నాం. కానీ, 2024-25 దేశవాళీ సీజన్ బరిలోకి దిగిన శ్రేయాస్ అయ్యర్.. పరుగుల వర్షం కురిపిస్తున్నాడు. ఏది ఏమైనా వైట్ బాల్ క్రికెట్‌లో టీమిండియాకు శ్రేయాస్ అయ్యర్ ఫస్ట్ లైన్ ప్లేయర్. అతను ఇప్పుడు ఉన్న ఫామ్‌ను చూస్తుంటే, ఛాంపియన్స్ ట్రోఫీ 2025 కోసం దావా వేస్తున్నట్లేనని తెలుస్తోంది. అయ్యర్ ప్రస్తుతం విజయ్ హజారే ట్రోఫీలో ఆడుతున్నాడు. అక్కడ అతని బ్యాట్ పరుగులు చేయడం లేదు. విజయ్ హజారే ట్రోఫీలో ఇప్పటివరకు ఆడిన 5 ఇన్నింగ్స్‌ల్లో శ్రేయాస్ అయ్యర్ 325 సగటుతో 325 పరుగులు చేశాడు. ఈ సమయంలో అతను 2 అర్ధ సెంచరీలు సాధించాడు.

Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**,and **Printed at SURYA DIGITAL PRINTERS,** H.No.1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. RNI. Title-Code:- TELTEL12333,** Cell:9985389183. **Email Id:vaarthavedhikasurya.yadadri@gmail.com**